సాక్షి 24|7
చిత్తూరు
గురువారం 4-1-2018

జన హృదయ స్పర్శ





కలికిరి మార్గంలో సాగుతున్న ప్రజాసంకల్పయాత్ర
(ఇన్‌సెట్‌లో) జగన్‌మోహన్‌రెడ్డికి సమస్యలు చెప్పుకుంటున్న అవ్వ

సామాన్య జనానికి దూరంగా జరగడమనే ప్రశ్న లేదు. స్పర్శించకూడదనే నియమాలన్నవే లేవు. చికాకు..అసహనం దరిదాపుల్లోనే కనిపించవు. దగ్గరకు తీసుకుంటూ..ఆప్యాయంగా పలకరిస్తూ..వయసుకు గౌరవమిస్తూ..బాధితులకు భరోసానివ్వడమే జగన్ లక్షణం. జననేతలో తొణికిసలాడే ఆ వ్యక్తిత్వమే సామాన్యుడికి గురి పెంచుతోంది. ఆ భావనే కష్టాన్ని చెప్పుకోవచ్చనే నమ్మకాన్ని కలిగిస్తోంది. ఓపిగ్గా జననేత వింటున్న తీరు విశ్వాసాన్ని రెట్టింపు చేస్తోంది. అందుకే జగన్ ప్రజాసంకల్పయాత్ర రోజురోజుకూ జన హృదయాలకు దగ్గరవుతోంది. పల్లె పల్లెకూ ఆత్మీయతను పంచుతోంది. తమ కష్టాలను తీర్చే పెద్ద బిడ్డ వచ్చిన అనుభూతి జనంలో ప్రస్ఫుటమవుతోంది. నాలుగేళ్లుగా పడుతున్న యాతనను విపక్ష నాయకుడికి వివరించి సాంత్వన చేకూరిన మనసుతో వెనుదిరుగుతున్నారు.

- సాక్షి ప్రతినిధి, తిరుపతి

2789

ఉద్యోగులకు ఊరట..!

6లో

భూములు దూరమై.. భుక్తి భారమై..!

- హంద్రీ–నీవా కాలువల కోసం భూములు కోల్పోయిన రైతులు
- పరిహారం అందక అవస్థలు
- పొట్టకూటి కోసం వలసలు



హంద్రీ-నీవా కాలువ

4లో

రేపు సదుంలో జగన్ బహిరంగ సభ

- 6న కల్లూరులో మైనారిటీల సదస్సు
- 8న పూతలపట్టు, 9న పెనుమూరులో బహిరంగసభలు
- యాత్ర షెడ్యూల్ వెల్లడించిన తలశిల

సాక్షి ప్రతినిధి, తిరుపతి : జిల్లాలో విపక్షనేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రకు సంబంధించి వారం రోజుల షెడ్యూల్‌ను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం బుధవారం రాత్రి వెల్లడించారు. 4న కలికిరి, సదుం మండలాల్లో పాదయాత్ర ముగిశాక 5న మధ్యాహ్నం 2 గంటలకు పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. 6న ఉదయం 10 గంటలకు కల్లూరులో మైనారిటీల ఆత్మీయ సదస్సును, ముస్లిం మైనారిటీలతో ముఖాముఖి నిర్వహించనున్నారన్నారు. 7న ఉదయం చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పుదిపట్లబైలు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు పాదయాత్ర పూతలపట్టు మండలానికి చేరుకుంటుందన్నారు. 8న మధ్యాహ్నం 3 గంటలకు పూతలపట్టులో, 9న పెనుమూరులో బహిరంగసభలు ఉంటాయన్నారు. బుధవారం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి రూట్‌ను ఖరారు చేసినట్లు రఘురాం తెలిపారు.



రైతులకు జగనన్న వరాలు



కలికిరి బస వద్ద వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు



జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి నడుస్తున్న రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, చింతల

- మేలోనే రైతులకు పెట్టుబడి సాయం
- యుద్ధప్రాతిపదికన సాగు నీటి ప్రాజెక్టులు
- చిత్తూరు విజయ డెయిరీని పునరుద్ధరిస్తాం
- రైతుల ముఖంలో చిరునవ్వులు చూస్తాం
- కలికిరి బహిరంగ సభలో ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, తిరుపతి :

'టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటుతున్నా ఏ ఒక్క రైతైనా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నారా? అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం కలికిరిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ఆయన మాటల్లోనే..చంద్రబాబు ప్రభుత్వానికి రైతులన్నా, సాగునీటి ప్రాజెక్టులన్నా ప్రేమ లేదు. ఇదే జిల్లాలో సహకార రంగంలో నడిచే విజయ డెయిరీని ఈ సీఎం పద్ధతి ప్రకారం మూయించారు. ఇప్పుడున్న ఎమ్మెల్సీ దొరబాబు ఆ రోజుల్లో డెయిరీ పాలక మండలి చైర్మన్. ఈయన సహకారంతో చేయాల్సిందంతా చేశారు. బిల్లులు ఆలస్యంగా చెల్లించడం వంటివి చేసి పాడి రైతులు క్రమంగా హెరిటేజ్ వైపు మళ్లేలా చేశారు. ఆ తర్వాత లాభాల్లో ఉన్న విజయ డెయిరీని శాశ్వతంగా మూయించారు. పాడి ఉన్న ఇంట సిరులు దొర్లు... అన్నది నానుడి. నేను చెబుతున్నా..దేవుడు ఆశీర్వదించి మన ప్రభుత్వం వస్తే చిత్తూరు విజయా డెయిరీని పునరుద్ధరిస్తామని'' జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు.

కలికిరిలో...జనం పలికిరి

ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం ఉదయం 8.30 గంటలకు చింతపర్తి శివారు నుంచి పాదయాత్ర మొదలైంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ బస దగ్గరకు వచ్చిన పార్టీ నాయకులు ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, చిత్తూరు, కుప్పం ఇన్‌చార్జులు జంగాలపల్లి శ్రీనివాసులు, చంద్రమౌళిలను పలకరించారు. అనంతరం పాదయాత్రకు ఉపక్రమించారు. చింతపర్తి రోడ్ల మీద పెద్ద ఎత్తున అభిమానులు వేచి ఉండటంతో వీరందరినీ పలకరిస్తూ, బాధిత హృదయాలకు సాంత్వన కలిగిస్తూ ముందుకు సాగారు. చింతపర్తి జెడ్పీ హైస్కూల్లో వాచ్‌మెన్‌గా రిటైర్ అయిన గుర్రప్ప జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి రెండు నెలలుగా పింఛను అందడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఎగువకూరపల్లికి చెందిన వికలాంగుడు మల్లికార్జున తనకు 90 శాతం అంగవైకల్యమున్నా అధికారులు పింఛను ఇవ్వడం లేదని వాపోయాడు. ఎర్రావారిపాలెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేసే నర్సింగ్ అసిస్టెంట్ గిరిబాబు రెండేళ్లుగా జీతాలు లేవని వివరించాడు. ఈ రకంగా వివిధ రకాల సమస్యలను వింటూ, మహిళల్ని ప్రేమగా పలకరిస్తూ విపక్షనేత ముందుకు సాగారు. చింతపర్తి సెంటర్‌లోకి రాగానే రైతు పార్థవరెడ్డి మరణించిన విషయాన్ని తెలుసుకుని మానవతా దృక్పథంతో ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ తర్వాత ఎదురొచ్చిన కొంతమంది మహిళలు గులాబీలను తెచ్చి రాజన్నబిడ్డకు అందించి అభినందనలు తెలిపారు. పాఠశాల చిన్నారులు ఎదురొచ్చి ఆటోగ్రాఫ్ తీసుకున్నారు.

పాదయాత్రలో పాల్గొన్నది వీరే....

బుధవారం పాదయాత్రలో పీలేరు నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, ఆర్‌కే రోజా, నారాయణస్వామి, వాల్మీకిపురం, పీలేరు, కలికిరి మండల నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు కలికిరి నాలుగు రోడ్ల కూడలిలో జరిగిన బహిరంగసభకు రైతులు, రైతు కూలీలతో సహా అన్ని వర్గాల వారూ తరలివచ్చారు.

రెండు టెంకాయలు ఎక్కువ కొట్టండి

ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేసింది. చెప్పిన మాటలేవీ చేయలేదు. మన ప్రభుత్వం వచ్చాక మనకు అవసరమైనవన్నీ చేద్దాం. ఇందుకోసం గట్టిగా దేవుని మొక్కండి. రెండు టెంకాయలు ఎక్కువ కొట్టండంటూ వైఎస్ జగన్ మహిళల్ని కోరారు. చింతపర్తి బస్టాండ్ సెంటరుకు చేరగానే నగరి ఎమ్మెల్యే ఆర్‌కే రోజా ఎదురొచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు హరిప్రసాదరెడ్డి ఏర్పాటు చేసిన గుర్రం అందరినీ ఆకట్టుకుంది.

సాంబారు గిన్నెపై పడి చిన్నారికి తీవ్ర గాయాలు



తీవ్రంగా గాయపడిన చిన్నారి హర్షిత

మదనపల్లె క్రైం : వేడిగా ఉన్న సాంబారు గిన్నెపై పడి ఐదేళ్ల చిన్నారి తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన బుధవారం గుర్రంకొండ మండలంలో జరిగింది. తల్లిదండ్రుల కథనం మేరకు.. గుర్రంకొండ కోటవీధిలో ఉంటున్న సుధాకర్, లక్ష్మీదేవి దంపతులు అదే ఊరులోనే పానీ పూరీ బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం వారు పానీ పూరీ తయారుచేశారు. అనంతరం సాంబారు చేస్తుండగా అక్కడ తన అక్క అశ్వినితో ఆడుకుంటున్న హర్షిత(5) ప్రమాదవశాత్తు సాంబారు గిన్నెపై పడింది. తీవ్రంగా గాయపడిన బాలికను 108లో హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి తీసుకెళ్లారు.

నీటి గుంతలో పడి విద్యార్థి మృతి



పవన్‌కుమార్ మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదన

తొట్టంబేడు: మండలంలోని కాసరం దళితవాడలో నీటి గుంతలో పడి విద్యార్థి మృతి చెందిన విషయం ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం మేరకు.. దళితవాడకు చెందిన గున్నయ్య కుమారుడు పవన్‌కుమార్ (13) అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. సోమవారం ఇంటి నుంచి వెళ్లిన బాలుడు తర్వాత కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు తెలిసిన వారు, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ప్రయోజనం లేదు. దీంతో తండ్రి గున్నయ్య మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో బుధవారం పాఠశాల పక్కనే ఉన్న నీటి గుంత(దేవుడిగుంత)లో మృతదేహం కనిపించింది. ఈ విషయాన్ని స్థానికులు విద్యార్థి కుటుంబ సభ్యులకు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లలో నీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు బహిర్భూమి కోసం నీటి గుంత వద్దకు వెళుతుంటారని స్థానికులు చెప్పారు. ఈ నేపథ్యంలో కాలుజారి విద్యార్థి పవన్‌కుమార్ మృతిచెంది ఉంటాడని పేర్కొన్నారు.

9న అపోలో టైర్ల పరిశ్రమకు భూమిపూజ



సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్

- హాజరుకానున్న సీఎం చంద్రబాబునాయుడు

వరదయ్యపాళెం: మండలంలోని చిన్నపాండూరు సమీపంలో ఏర్పాటు కానున్న అపోలో టైర్ల పరిశ్రమకు ఈ నెల 9న భూమి పూజ నిర్వహించనున్నారు. మేరకు అపోలో యాజమాన్యం ఏర్పాట్లు చేపట్టింది. బుధవారం తిరుపతి సబ్ కలెక్టర్ నిశాంత్ కుమార్, పరిశ్రమల శాఖ జీఎం అనిల్ కుమార్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఐఎల్ రామ్, పుత్తూరు డీఎస్పీ భవాని శ్రీహర్ష సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై పరిశ్రమ ప్రతినిధులతో సమీక్షించారు.

పరిహారం కోసం రైతుల ఎదురుచూపు

అపోలో టైర్ల పరిశ్రమ ఏర్పాటుకు చిన్న పాండూరు రెవెన్యూలోని సర్వే నెంబర్ 44లో మొదటి విడతగా 270 ఎకరాలు కేటాయించారు. భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.6.5 లక్షల పరిహారాన్ని అందజేశారు. మరో 100 ఎకరాలకు సంబంధించి రైతులకు పరిహారం అందాల్సి ఉంది. దీనిపై రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదటి విడతలో భూములు కోల్పోయిన గిరిజన కుటుంబాలకు ఇంకా పరిహారం అందాల్సి ఉంది. ఏర్పాట్లు పరిశీలించేందుకు వచ్చిన సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్‌ను కలిసేందుకు కొందరు గిరిజనులు ప్రయత్నించినా పట్టించుకోకుండా వెళ్లిపోవడం సర్వత్రా విమర్శలకు దారితీసింది.

కొడుకు హత్య కేసులో తండ్రికి జీవిత ఖైదు

తిరుపతి లీగల్: భార్యపై అనుమానంతో 5 నెలల కొడుకును చంపిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.2 వేల జరిమానా విధిస్తూ తిరుపతి 10వ అదనపు జిల్లా జడ్జి పురుషోత్తంకుమార్ బుధవారం తీర్పు చెప్పారు. కోర్టు మానిటరింగ్ అధికారులు ఈశ్వరయ్య, రామకృష్ణారెడ్డి కథనం మేరకు.. నగరి మండలం మేళపట్టు హరిజనవాడకు చెందిన జి.బాబు నింద్ర మండలం శ్రీరామాపురం హరిజనవాడకు చెందిన జి.రుత్తమ్మను 2010లో వివాహం చేసుకున్నాడు. ఆమె తల్లిదండ్రులు అతడికి రూ.30 వేలు, 15 సవర్ల బంగారు నగలు కట్నంగా ఇచ్చారు. కొన్నాళ్ల తరువాత అతను బంగారు నగలను విక్రయించాడు. అనంతరం అదనపు కట్నం కోసం భార్యను మానసికంగా, శారీరకంగా వేధించసాగాడు. ఈ క్రమంలో కూలికి వెళ్లినప్పుడు రుత్తమ్మ వేరే మగవారితో చనువుగా మాట్లాడుతోందని బాబు చెల్లెలు ఏసమ్మ చెప్పడంతో భార్యపై అనుమానిస్తూ వచ్చాడు. ఈ క్రమంలోనే ఆమె గర్భందాల్చింది. 2013 జనవరిలో ఆమె మగశిశువుకు జన్మనిచ్చింది. ఆ బిడ్డ తనకు పుట్టలేదని అనుమానం పెంచుకున్నాడు. 2013 జూన్ 9వ తేదీన బాబు అత్తగారి ఇంటికి వెళ్లాడు. రాత్రి అక్కడే ఉన్నాడు. అర్ధరాత్రి సమయంలో 5 నెలల తన కుమారుడు కిశోర్‌ను తీసుకుని అరణియార్ నది వద్దకు వెళ్లి గొంతు నులిమి చంపేసి పూడ్చిపెట్టాడు. అనంతరం లారీ ఎక్కి తిరుపతి– చెన్నై హైవేలోని ప్రైడ్ హోటల్ సమీపంలో దిగాడు. అక్కడున్న పాత భవనంలో నిద్రించి మరుసటి రోజు తన గ్రామానికి వెళ్లిపోయాడు. 5 నెలల బాలుడు కనపడకపోవడంతో రుత్తమ్మ ఆమె కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెదికారు. 2 రోజుల తరువాత ధనరాజ్ అనే వ్యక్తి బాలుడి శవాన్ని గుర్తించి వారికి తెలిపాడు. దీంతో రుత్తమ్మ తన భర్త బాబుతో పాటు అతని తల్లిదండ్రులు జి.గాంధీ, జి.మునెమ్మ, అతని చెల్లెలు ఏసమ్మపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి నగరి సీఐలు నాగేశ్వర్‌రెడ్డి, శివభాస్కర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేసి నలుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితుడు బాబుపై మాత్రం నేరం రుజువు కావడంతో అతనికి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. మిగతా ముగ్గురినీ విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ ఆదినారాయణ వాదించారు.


జిల్లా కోర్టు సీఏఓగా సుందరేశన్

తిరుపతి లీగల్: చిత్తూరు జిల్లా కోర్టు చీఫ్ ఏఓగా బిడి. సుందరేశన్‌ను నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు కోర్టు సీఏఓగా విధులు నిర్వహిస్తున్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

చౌడేపల్లె: తనపై అన్యాయంగా దొంగతనం నిందమోపంతో మనస్తాపం చెంది వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం చెడుగుట్లపల్లె సమీపంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని చిన్నకొండామర్రికి చెందిన గోవిందప్ప కుమారుడు సి.భాస్కర్(38) బార్బర్ షాపు నిర్వహిస్తున్నాడు. గత నెల 29వ తేదీన గ్రామంలోని అతని అన్న రమణయ్య ఇంటిలో చోరీ జరిగింది. భాస్కర్ దొంగతనం చేశాడనే అనుమానంతో గ్రామపెద్దలు పంచాయతీ నిర్వహించి మందలించారు. అంతేగాక రాజనాల బండకు వెళ్లి ప్రమాణ ం చేయాలని తీర్మానించారు. నేరం ఒప్పుకొని నగలు, నగదు ఇవ్వకపోవడంతో చౌడేపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని భాస్కర్‌ను విచారించారు. ఈ క్రమంలో బుధవారం భాస్కర్ తన భార్య వద్ద వంద రూపాయల డబ్బులు తీసుకొని వెళ్లాడు. ఎంతసేపటికీ రాలేదు. చుట్టుపక్కల విచారిస్తుండగా చెడుగుట్లపల్లె రోడ్డులోని ఓ చెట్టుకు భాస్కర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు పశువుల కాపురులు గ్రామస్తులకు సమాచారమిచ్చారు. మృతుని కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. దొంగతనం నింద మోపడంతోనే తన భర్త ఆత్మహత్య చేసుకొన్నాడని, ఇక తమకు దిక్కెవరని మృతుడి భార్య క్రిష్ణమ్మ కన్నీరుమున్నీరైంది. ఎస్‌ఐ శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

భవిష్యం



మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

భూములు దూరమై..

భుక్తి భారమై..!

కుప్పం ప్రాంతానికి హంద్రీ-నీవా నీటిని తీసుకొచ్చేందుకు కాలువల ఏర్పాటు కోసం ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. అయితే భూములిచ్చిన రైతులకు పరిహారం అందించడంలో రెండేళ్లుగా మీనమేషాలు లెక్కిస్తోంది. ఫలితంగా భూములిచ్చిన రైతులు కూలీలుగా మారి వలసబాట పడుతున్నారు.



గుడుపల్లె మండలం సిరిగిర్లపల్లెకు చెందిన ఈయన పేరు రామప్ప. ఏడుగురు సంతానం. వీరిలో ఐదుగురికి మతిస్థిమితం లేదు. సిరిగిర్లపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న 1.64 ఎకరాలను ప్రభుత్వం హంద్రీ-నీవా కాలువ కోసం తీసుకుంది. సర్వే నెం.158/4లో 0.25 ఎకరాలు, 159/4లో 0.84 ఎకరాలు, 158/3లో 0.54 ఎకరాలు. ఈ పొలం కుటుంబానికి ఆధారంగా ఉండేది. ప్రస్తుతం వర్షాలు కురిసి ఎటు చూసినా వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన తోటి రైతులను చూసి అల్లాడిపోతున్నాడు. మతిస్థిమితం లేని ఐదుగురు సంతానంలో ఒక్కరికి మాత్రమే పింఛను అందుతోంది. కుటుంబ పోషణ భారంగా మారిందని రామప్ప కన్నీరుమున్నీరు అవుతున్నాడు.



ఈమె పేరు శారదమ్మ. గుడుపల్లె మండలం సిరిగిర్లపల్లె వాసి. భర్త వెంకటేష్ కొంత కాలం క్రితం మృతి చెందడంతో ఇద్దరు సంతానంతో జీవనం సాగిస్తోంది. సిరిగిర్లపల్లె రెవెన్యూలో సర్వే నెం.156/5లో 0.59 ఎకరాలు, 162/2లో 0.82 ఎకరాల భూమి హంద్రీ-నీవా కాలువకు తీసుకున్నారు. ఆమె పొలంలో ఉన్న మామిడిచెట్లు, కొబ్బరిచెట్లకు పరిహారం అందిస్తామన్న అధికారులు పైసా కూడా ఇవ్వలేదు. పిల్లలు, కుటుంబ పోషణ గగనమై సిరిగిర్లపల్లెలో చిల్లర దుకాణాన్ని నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది.



గుడుపల్లె మండలం కుప్పిగానిపల్లెకు చెందిన ఈమె పేరు గంగమ్మ. హంద్రీ- నీవా కాలువ పరిహారం కోసం రెండున్నర ఏళ్లుగా ఎదురుచూస్తోంది. సర్వే నెం. 153/2బిలో 1.80 ఎకరాలు కాలువ కోసం తీసుకున్నారు. ఏళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదు. భర్త మృతి చెందగా, పిల్లలు కూడా లేకపోవడంతో అనాథ జీవనం సాగిస్తోంది. ఉన్న పొలంలో కౌలు ద్వారా వచ్చే ఆదాయంతో జీవనం సాగించేది. భూమిని కాలువ కోసం తీసుకోవడంతో దుర్భర జీవితం గడుపుతోంది.

- **హంద్రీ-నీవా కాలువల కోసం భూములు కోల్పోయిన రైతులు**
- **పరిహారం అందక అవస్థలు**
- **పొట్టకూటి కోసం వలసబాట**

కుప్పం: కుప్పం ప్రాంతానికి హంద్రీ-నీవా నీటిని తీసుకొచ్చేందుకు రామకుప్పం మండల నుంచి కుప్పం వరకు 73 కిలోమీటర్ల కాలువలు తవ్వారు. ఈ కాలువల కోసం 2015లో కుప్పం, రామకుప్పం, శాంతిపురం, గుడుపల్లె మండలాల్లో 1,860 మంది రైతుల నుంచి 1,180 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే ఆ భూములకు ఇంతవరకు నష్టపరిహారం అందించలేదు. రెండేళ్లుగా బాధిత రైతులు నిత్యం పొలాల రికార్డులు చేతపట్టి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఉన్నతాధికారులు, పాలకులను ప్రశ్నిస్తే.. స్థానిక నాయకుల నుంచి బెదిరింపులు ఎదుర్కొంటున్నారు.



భూములు కోల్పోయి దీనావస్థకు చేరిన రామప్ప కుటుంబం

పరిహారం అందక వలసబాట..

కుప్పం ప్రాంతంలో ఏళ్ల తరువాత వర్షాలు కురిసి చెరువులు, బావులు, బోర్లలో నీరు పుష్కలంగా చేరింది. ఈ సమయంలో వ్యవసాయం చేసేందుకు భూములు లేకుండా పోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఉన్న భూములను హంద్రీ-నీవా కాలువ కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకోగా, నష్టపరిహారం కూడా ఇవ్వకపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇటు వ్యవసాయం చేసేందుకు భూమి లేక, అటు నష్టపరిహారం అందక కూలి పనుల కోసం బెంగళూరుకు వలస బాట పడుతున్నారు.

ఎన్నిసార్లు తిరగాలి..?

జీవనానికి ఆధారంగా ఉన్న పొలాన్ని కాలువ కోసం తీసుకున్నారు. పొలాలు పోవడంతో మేం కూలీలుగా మారాం. ఇటీవల కురిసిన వర్షాలతో ప్రస్తుతం ఊరంతా సేద్యం చేస్తుంటే.. మాకా పరిస్థితి లేదని గుండె తరుక్కుపోతోంది. భూములకు నష్ట పరిహారం చెల్లిస్తామన్న అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటమే మానేశారు. సుమారు రెండేళ్లుగా పరిహారం కోసం అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయాం. అధికారులు ఇప్పటికైనా స్పందించి పరిహారం చెల్లించాలి.

- అమృత, వడ్డిగొల్లపల్లె, కుప్పం మండలం

ఇళ్లు దెబ్బతిన్నా పట్టించుకోలేదు



కాలువ తవ్వకాలతో మా గ్రామంలో ఇళ్లు చాలావరకు దెబ్బతిన్నాయి. మా ఇల్లు పగుళ్లుపోయి, పైకప్పు ధ్వంసమైంది. మా గ్రామానికి ఆనుకుని కాలువ వెళ్లడం వల్ల 40 ఇళ్ల వరకు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వీటిని మరమ్మతులు చేయిస్తామన్న అధికారులు, కాంట్రాక్టర్లు పట్టించుకోనే లేదు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లలో భయాందోళనల నడుమ జీవనం సాగిస్తున్నాం.

- లక్ష్మక్క, వడ్డిగొల్లపల్లె, కుప్పం మండలం

నష్టపరిహారం అందించాల్సి ఉంది

హంద్రీ-నీవా కాలువ కోసం భూములిచ్చిన రైతుల్లో చాలామందికి నష్టపరిహారం అందించాం. ఇంకా రూ.6 కోట్ల వరకు పరిహారం అందించాల్సి ఉంది. వివాదాల్లో ఉన్న భూములు, కొన్ని రెవెన్యూ సమస్యలపై ఆలస్యమవుతోంది. ప్రభుత్వానికి నివేదికలు పంపాం. నిధులు విడుదల కాగానే అందరికీ అందిస్తాం.

- పీవీ.రామిరెడ్డి, ఈఈ, హంద్రీ-నీవా కాలువ కుప్పం కెనాల్

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

31.2°/19.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

సాక్షి
మన చిత్తూరు
5 చిత్తూరు | గురువారం | జనవరి | 4 | 2018

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505,
శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347, బాలసుందరం (రూరల్) - 9440939873,
కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325





జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, (ఇన్‌సెట్) ఎల్‌బీపురంలో మూతబడిన పాఠశాల

రోజుకో అసంబద్ధ నిర్ణయంతో విమర్శల పాలవుతున్న రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి సభలకు విద్యార్థులు, టీచర్లు తప్పనిసరిగా రావాలని జీఓ జారీ చేసింది. ఫలితంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతోంది. విద్యా సంవత్సరం చివరి అంకంలో ఇలా.. సభలకు విద్యార్థులను తరలించడం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

సభలకు చిన్నారులు

- అటకెక్కుతున్న సర్కారు చదువులు
- జన్మభూమి సభలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తరలింపు
- పుస్తకాలు ఎత్తని విద్యార్థులు, టీచర్లు
- సర్కారు తీరుపై విద్యావేత్తల ఆగ్రహం

చిత్తూరు ఎడ్యుకేషన్:


నియోజకవర్గంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోంది. దీంతో పేద విద్యార్థుల చదువులు అటకెక్కుతున్నాయి. జన్మభూమి సభలకు ప్రజలు పెద్దగా రాకపోవడంతో.. విద్యార్థులు, టీచర్లు తప్పకుండా హాజరవ్వాలని ఉన్నతాధికారులు హుకుం జారీ చేస్తున్నారు. పది రోజుల పాటు సభలు, ర్యాలీలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేయడంతో విద్యార్థులు చదువు కుంటుపడుతోంది. అంతే కాకుండా టీచర్లు జన్మభూమి పనులలో నిమగ్నమవడం వల్ల సకాలంలో సిలబస్ పూర్తి చేయలేని పరిస్థితి ఎదురవుతోంది. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు మార్చి నుంచి వరుసగా పరీక్షలు ప్రారంభమవుతాయి. ఇలాంటి సమయంలో చదువుపై ఏకాగ్రత పెట్టాల్సిన విద్యార్థులతో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించడం అన్యాయమని వారి తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘనేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

కార్పొరేట్, ప్రైవేట్‌కు మినహాయింపు..

నియోజకవర్గంలోని చిత్తూరు అర్బన్, రూరల్, గుడిపాల మండలాల్లో 328 పాఠశాలలున్నాయి. అందులో 104 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నడుస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను జన్మభూమి సభలకు మినహాయింపును ఇచ్చారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఒక న్యాయం, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల పట్ల మరొక న్యాయం పాటిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంత వరకు పలు సబ్జెక్టులలో సిలబస్ పూర్తికాలేదు. ఇలాంటి సమయంలో జన్మభూమి కార్యక్రమం అంటూ పది రోజుల పాటు సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

నియోజకవర్గం వివరాలు

ప్రభుత్వ పాఠశాలలు	328
కళాశాలలు	27
ప్రైవేట్, పాఠశాలలు, కళాశాలలు	189
విద్యార్థులు	13500



విద్యార్థులంటే చులకన



జన్మభూమి సభలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను రమ్మని చెప్పి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులను ఎందుకు పిలవడం లేదు? ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులంటే ప్రభుత్వానికి చులకన అయిపోయారా..? టీడీపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై కపట ప్రేమను చూపి, కార్పొరేట్‌ను పరోక్షంగా ప్రోత్సహిస్తోందనడానికి జన్మభూమి సభలే నిదర్శనం.

– శివారెడ్డి, ఏఐఎస్ఎఫ్, రాష్ట్ర నాయకుడు

టీచర్లు పాఠాలు చెప్పలేకపోతున్నారు



జన్మభూమి కార్యక్రమాలకు సంబంధించి నివేదికలు, ఇతర పనులను ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు అప్పజెప్పుతుండడంతో సకాలంలో సిలబస్ పూర్తి చేయలేకపోతున్నారు. ఈవిషయం పై తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి జన్మభూమి కార్యక్రమాలకు విద్యార్థులు పాల్గొనకుండా మినహాయింపును కల్పించాలి.

– గిరిప్రసాద్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు

ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో టీచర్లకు సూచనలిస్తున్న నిపుణులు

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థుల్లో 100 శాతం ఫలితాలు సాధించేందుకు టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఉన్న బాలాజీ కాలనీ మున్సిపల్ పాఠశాలలో చిత్తూరు డీవైఈఓ విజయేంద్రరావు, సర్వ శిక్షాఅభియాన్ ఏఎంఓ మోహన్ పర్యవేక్షణలో శిక్షణ ఇచ్చారు. అనంతరం డీవైఈఓ విలేకర్లతో మాట్లాడుతూ గణితం, ఇంగ్లీషు టీచర్లకు నిష్ణాతులతో శిక్షణ ఇప్పించి మెళుకువలు తెలియజేశారు. ఈ నెల 6వ తేదీన పాఠశాలల్లోని సీ,డీ గ్రేడ్ విద్యార్థుల్లో ఫలితాలను మెరుగుపరచడం కోసం, విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో 10 పాయింట్లు సాధించేలా చేసేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ రోజు జిల్లాలోని 14 ప్రాంతాలలో శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే అదే రోజు జిల్లాలోని 364 సీఆర్‌సీ కేంద్రాలలో 6,7,8 తరగతుల టీచర్లకు శిక్షణకార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ శిక్షణలో సర్వశిక్షా అభియాన్ అసిస్టెంట్ ఏఎంఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు సీటీఎంగా రాము



రాము

చిత్తూరు రూరల్: చిత్తూరు ఆర్టీసీ సీటీఎం (డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్)గా రాము బుధవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఈ స్థానంలో పనిచేస్తున్న కృష్ణారావ్‌ను ఇటీవల నెల్లూరుకు బదిలీ చేసిన విషయం విధితమే. కాగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీటీఎం మాట్లాడుతూ ఆర్టీసీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పించడంలో లోటుపాట్లు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

రెండోరోజూ మొక్కుబడిగానే..

- వెలవెలబోయిన జన్మభూమి సభలు

చిత్తూరు (రూరల్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జన్మభూమి– మా ఊరు కార్యక్రమం నియోజకవర్గంలో రెండవ రోజు బుధవారం కూడా మొక్కుబడిగా సాగించారు. చిత్తూరు నగరంలో 7,8,9 10,11,41 వార్డులో కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే రూరల్ మండలంలోని పచ్చనపల్లి, అనంతాపురం పంచాయతీల్లో కూడా నిర్వహించారు. అధికారుల అలసత్వం కారణంగా సభ ప్రారంభం అన్ని చోట్ల గంటపాటు ఆలస్యమైంది. సభను కాసేపు ప్రభుత్వ పథకాలు, పంపిణీలు, అర్జీలు తీసుకోవడానికి మాత్రమే పరిమితం చేశారు.

–11 వార్డులో స్థానిక కార్పొరేట్‌కు జన్మభూమి కార్యక్రమానికి సమాచారం లేదని సభ ప్రారంభంలోనే కొందరూ గోల చేశారు. అలాగే స్థానికంగా పనిచేసే అధికార సిబ్బందికి సమాచారం ఇవ్వలేదు. దీనిపై స్థానిక టీడీపీ నాయకులు అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.



గుడిపాల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

7వ వార్డులో ప్రజలు రాకపోవడంతో స్థానిక పాఠశాలలోని విద్యార్థులను కూర్చోబెట్టారు. అధికారుల ప్రసంగం విని విసిగిపోయారు. 8 వార్డులో అంగన్‌వాడీ మెర్జ్ సెంటర్‌పై ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. అలాగే 41,9,10వ వార్డులో కూడా సమస్యలపై ప్రజలు ఏకరువు పెట్టారు. పచ్చనపల్లి, అనంతాపురంలో పంచాయతీల్లో కూడా ప్రధానంగా రేషన్‌కార్డు సమస్యపై పలువురు అర్హులు అధికారులకు నిలదీశారు.

అడగండి.. పరిష్కరించుకోండి..!

మీ సమస్యలు ఏవైనా ఉంటే సభ దృష్టికి తీసుకొచ్చి ఈ పది రోజుల పాటు పరిష్కరించుకోవచ్చునన్ని ఎమ్మెల్యే సత్యప్రభ, మేయర్ కఠారి హేమలత పేర్కొన్నారు. నగరంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్ని ప్రసంగించారు. అనంతరం కానుక, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కమిషనర్ బాలసుబ్రమణ్యం, ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షులు పులివర్తినాని, కార్పొరేటర్ లక్ష్మీ శేషాద్రినాయుడు, నాయకులు కటి ప్రవీణ్, మాపాక్షి మోహన్ తదితరులు పాల్గొన్నారు. చిత్తూరు మండలంలో జరిగిన సభకు ఎంపీపీ సునీత అధ్యక్షత వహించి మాట్లాడారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాసన్, ఏఓ శ్రీకాంత్‌రెడ్డి, వైద్యాధికారి వినాయక్, సర్పంచులు, స్థానికులు పాల్గొన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డీకే సత్యప్రభ పేర్కొన్నారు. మండలంలో బుధవారం పాపసముద్రం, గుడిపాల పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులను ఇవ్వడం జరిగిందన్నారు. డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి సరుకులను అందజేశారు. స్పెషలాఫీసర్ సాయినాథ్, ఎంపీడీఓ మల్లికార్జున్, తహసీల్దార్ బెన్నురాజ్, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

– ఇద్దరి అనుమానితుల అరెస్టు

గుడిపాల: చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిలో గంజాయిని గుడిపాల పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఓ ప్రైవేట్ బస్సులో గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో బుధవారం నరహరిపేట పోలీస్‌స్టేషన్ ఎదురుగా బస్సులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఓ ప్రైవేట్ బస్సు సీటు కింద గంజాయిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేరళ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు.



ఉద్యోగులకు ఊరట..!

సీపీఎస్ విధానం రద్దు చేయడం నా వల్ల కాదు.. కేంద్రం చేతుల్లో ఉంది. ఆ సమస్యపై కేంద్రం తీసుకునే నిర్ణయంపై కట్టుబడి ఉండాల్సిందే.. ఇవి సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన మాటలు.

సీపీఎస్ విధానం వలన నష్టపోతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు అండగా ఉంటా. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వారంలోపే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి బాధితులకు న్యాయం చేసి భద్రత కల్పిస్తా.. ఇదీ వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ.

- సీపీఎస్‌తో వేలాది కుటుంబాలకు నష్టం
- వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే రద్దు: వైఎస్ జగన్ హామీ
- సీపీఎస్ రద్దు చేయలేమని చేతులెత్తేసిన సీఎం చంద్రబాబు

జిల్లాలో సీపీఎస్ బాధితులు	విద్యాశాఖలో	పోలీసు శాఖలో	రెవెన్యూలో	మిగిలిన శాఖల్లోని ఉద్యోగులు
15,500 మంది	9,000 మంది	2000 మంది	2,200 మంది	2,300 మంది

చిత్తూరు ఎడ్యుకేషన్: భారతీయుల సగటు జీవితకాలం పెరిగింది. దీంతో పెన్షనర్లకు పెన్షన్ చెల్లించడం కష్టమవుతోందని భావించింది ఆనాటి ఎన్‌డీఏ ప్రభుత్వం. ఆర్థిక వ్యవస్థపై భారం పడుతున్నందున పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను 2004 జనవరి 1న కేంద్రంలో ప్రారంభించారు. అప్పటి నుంచి ఆ విధానం వలన ఎన్నో కుటుంబాలకు భద్రత లేకుండా పోతోంది. జిల్లాలో సీపీఎస్ వల్ల 15,500 మంది ఉద్యోగులు నష్టపోతున్నారు.

భరోసా లేని ఉద్యోగం..



సీపీఎస్ అమలైనప్పటి నుంచి ఉద్యోగాల్లో చేరిన వారికి భరోసా లేకుండా పోయింది. ఉద్యోగ విరమణ అయిన తర్వాత వృద్ధాప్య జీవితాన్ని సీపీఎస్ ఏమాత్రం ఆదుకునేలా లేదని వాపోతున్నారు. ఉద్యోగులు 25–30 ఏళ్లు పని చేసి పదవీ విరమణ పొందితే.. వారికి దక్కేది ఫ్యామిలీ పెన్షన్, రిటైర్‌మెంట్ పెన్షన్, జీపీఎఫ్ తదితర సౌకర్యాలు మాత్రమే. ఇతర పెన్షన్ లాభాలు పొందలేకపోతున్నారు. అయిదేళ్ల పాటు పనిచేసే ప్రజాప్రతినిధులకు జీవితాంతం పెన్షన్ ఇస్తున్నారు. వారికన్నా ఎక్కువ కాలం పనిచేసే తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ ప్రభుత్వ మోసం..

పాత పెన్షన్ విధానం అమలు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ ఏనాడో స్పష్టం చేసింది. ఏ పెన్షన్ విధానంలో కొనసాగాలన్న స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వాలదేనని కేంద్రం వెల్లడించింది. అయితే రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వం సీపీఎస్ బాధితులకు న్యాయం చేయకుండా మోసం చేస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా పలుమార్లు పెద్ద ఎత్తున ధర్నాలు చేసినా ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు.

వైఎస్ జగన్ భరోసా..

టీడీపీపై నమ్మకం పోయిన సీపీఎస్ బాధితులు ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వారి సమస్యలను మొరపెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామన్న ఆయన హామీ బాధితులకు భరోసా ఇచ్చింది. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి తగిన గుణపాఠం చెబుతామని అంటున్నారు.



సీపీఎస్ రద్దు చేస్తామన్న వైఎస్ జగన్ హామీతో హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

పాత పెన్షన్ విధానంతో కలిగే లాభాలివే..

ప్రతి నెలా జీతం నుంచి సొమ్ము చెల్లించకున్నా ఉద్యోగ విరమణ అయిన తర్వాత ప్రతినెలా నిర్దిష్టమైన పెన్షన్ వస్తుంది. ప్రతి పీఆర్సీ, డీఏ పెరుగుతూ ఉంటుంది. ఇలా ఉద్యోగి బతికున్నంతకాలం పెన్షన్ అందడంతో పాటు, చనిపోయిన తర్వాత కూడా పెన్షనర్ భార్యకు ఫ్యామిలీ పెన్షన్ వస్తుంది. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉండి మరణిస్తే అతని కుటుంబంలో అర్హులైన వారికి దామాషా పద్ధతిన జీవితాంతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లిస్తారు. ఇది కూడా ప్రతి పీఆర్సీ, డీఏ పెరుగుతుంది. ఉద్యోగి అవసరాల కోసం ప్రతినెలా జీతంలో కొంతభాగం జీపీఎఫ్ ఖాతాలో పొదుపు చేసుకోవచ్చు. ఈ ఖాతాలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది. ఈ సొమ్ముపై నిర్దిష్ట వడ్డీని ప్రతినెలా చెల్లిస్తుంది. ఉద్యోగికి అవసరమైనప్పుడు కొంత సొమ్ము వడ్డీలేని రుణంగా పొందే అవకాశం కల్పిస్తారు. మళ్లీ ఆ రుణాన్ని సులభ వాయిదాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుం ది. ఉద్యోగ విరమణ సమయంలో తన శక్తి సామర్థ్యాలను ప్రభుత్వ సేవకు వినియోగించినందుకు బహుమానంగా దామాషా ప్రకారం రూ.12 లక్షల వరకు గ్రాట్యుటీ చెల్లిస్తారు. అలాగే ఉద్యోగికి వచ్చే ఆర్థిక బెనిఫిట్స్‌పై ఎలాంటి ట్యాక్స్ ఉండదు.



రాష్ట్రంలో రెండు రకాల పెన్షన్లు ..

రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 తర్వాత నుంచి రెండు రకాల పెన్షన్ విధానాలను అమలు చేస్తున్నారు. ఆ తేదీకి ముందు ఉద్యోగంలో చేరిన వారికి పాత పెన్షన్ విధానం, తరువాత చేరిన వారికి సీపీఎం విధానం అమలవుతోంది. అంటే ఒకే ఆఫీస్.. ఒకే కేడర్.. ఒకే పని చేస్తున్న ఉద్యోగులకు రెండురకాల పెన్షన్ స్కీమ్‌లు వర్తిస్తున్నాయి. దీని వల్ల సమానత్వం, సమన్యాయం జరగడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ -14కి వ్యతిరేకమని విద్యావేత్తలు వెల్లడిస్తున్నారు.

సీపీఎస్‌తో నష్టపోతున్నారు



సీపీఎస్ విధానం వల్ల 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారు చాలా నష్టపోతున్నారు. సీపీఎస్ రద్దు నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం పైనే ఉంటుందని కేంద్రం ఎప్పుడో స్పష్టం చేసింది. అయితే ఇక్కడ అధికారంలో ఉన్న టీడీపీ సీపీఎస్ రద్దు తమ చేతిలో లేదని ప్రకటించడం అన్యాయం.

- బాలాజి, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

జగన్ హామీని స్వాగతిస్తున్నాం



అధికారంలోకి రాగానే సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న ప్రతిపక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి హామీని స్వాగతిస్తున్నాం. బాధితులకు అధికార పార్టీ ఇవ్వని భరోసాను ప్రతిపక్ష నేత ఇవ్వడం ముదావహం. ఉద్యోగుల భద్రత కోసం ఆయన ముందస్తుగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయం.

- గిరిప్రసాద్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు

పింఛన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు



ఉద్యోగులకు పింఛన్ భిక్ష కాదు.. వారి హక్కు అని న్యాయస్థానం తీర్పునిచ్చింది. సీపీఎస్ వల్ల లక్షలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. సీపీఎస్ ను రద్దు చేసేంత వరకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అన్ని రాజకీయపార్టీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది.

- పురుషోత్తంనాయుడు, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

రాయితీలను కోల్పోతున్నారు



సీపీఎస్ విధానం వలన ఉద్యోగులు ఎన్నో పింఛన్ రాయితీలను కోల్పోతున్నారు. సీపీఎస్‌ను రద్దు చేస్తానని జగన్ ఇచ్చిన హామీ చారిత్రాత్మకం. సీపీఎస్ వలన ఉద్యోగాలకు భద్రత లేకుండా పోతోంది. ఉద్యోగులకు అండగా ఉండాల్సిన టీడీపీ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం సరికాదు.

- మదన్‌మోహన్‌రెడ్డి, ఎస్టీయూ నేత

ఆర్థిక భరోసా లేకుండా పోతోంది



సీపీఎస్ విధానం వలన ఉద్యోగులకు ఆర్థిక భరోసా లేకుండా పోతోంది. ఉద్యోగుల హక్కులను కాలరాసేలా ప్రభుత్వాలు వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. అధికారంలోకి రాగానే సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న ప్రతిపక్షనేత జగన్ హామీ సీపీఎస్ బాధితులకు కొండంత ధైర్యం.

- గుణశేఖర్‌రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర నేత

వెఎస్ జగన్ ఉద్యోగుల పక్షపాతి..



అధికారంలోకి రాగానే సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తానని ప్రతిపక్ష నేత జగన్ ఇచ్చిన హామీని స్వాగతిస్తున్నాం. ఆయన ఉద్యోగులు, ఉపాధ్యాయుల పక్షపాతి. ఉద్యోగుల కష్టాలను ప్రత్యక్షంగా ఆయన పాదయాత్రలో చూస్తున్నారు. సీపీఎస్ రద్దు కోసం పోరాడుతూనే ఉన్నాం.

- యండపల్లి శ్రీనివాసులురెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ

చింతపర్తిలో

జననేతకు బ్రహ్మరథం

- అడుగడుగునా అపూర్వ ఆదరణ
- జగన్ నినాదాలతో హోరెత్తిన పల్లె
- పిల్లలు, పెద్దలు ఆత్మీయ పలకరింపు

సాక్షిప్రతినిధి, తిరుపతి/సాక్షి, తిరుపతి:

ప్రజా సంకల్పయాత్రలో భాగంగా బుధవారం ఉదయం పీలేరు నియోజకవర్గం చింతపర్తికి చేరుకున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, నగరి ఎమ్మెల్యే ఆర్‌కే రోజా ఆత్మీయ స్వాగతం పలికారు. తన తాతయ్య ఇంట్లో ఉండి చదువుకున్న రోజా చాలాకాలం చింతపర్తిలో గడిపారు. తాను టీడీపీలో ఉన్నప్పుడు పోటీ చేయాలనుకున్న సెగ్మెంట్ కూడా ఇదే. చింతపర్తిలో రోజాకు బంధుగణం ఎక్కువ. ప్రజల సంక్షేమాన్ని కోరి పాదయాత్ర చేపట్టిన అధినేత జగన్ మోహన్ రెడ్డికి దగ్గరుండి స్వాగతం పలకాలని ఆమె ఆశించారు. ముందుగానే చింతపర్తికి చేరుకున్నారు. భారీ సంఖ్యలో మహిళలను వెంటబెట్టుకుని జననేతకు స్వాగతం పలికారు. నుదుట కుంకుమ బొట్టుపెట్టి, హారతి పట్టారు.

పక్కనున్న స్థానిక మహిళలు జై జగన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మహిళల ఆహ్వానానికి ముగ్ధుడైన ప్రతిపక్షనేత చింతపర్తి సోదరీమణుల ఆప్యాయతలను గుండెల్లో దాచుకుంటానని బదులిచ్చారు.

ఒక ఊరు.. మూడు గంటలు

పీలేరు నియోజకవర్గంలో ఓ చిన్న గ్రామం చింతపర్తి. బుధవారం ప్రజాసంకల్పయాత్రలో భాగంగా జననేత ఈ గ్రామాన్ని దాటేందుకు సుమారు మూడు గంటల సమయం పట్టింది. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డిపై ఉన్న అభిమానం.. ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న ప్రేమానురాగాలు ఆ గ్రామస్తులను కట్టిపడేశాయి.

గ్రామానికి పండగొచ్చింది

వాయల్పాడు మండల పరిధిలోని చింతపర్తి నుంచి 51వ రోజు ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించారు. రాజన్న బిడ్డ వస్తున్నాడని తెలిసి గ్రామ మహిళలు వేకువనే నిద్రలేచారు. ఇళ్ల ముందు కళ్లాపి చల్లి జననేతకు స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. గ్రామంలో ప్రతి ఇంటి ముందు ఆయనకు హారతులు పట్టి అభిమానాన్ని చాటుకున్నారు. కళాకారులు, భజన బృందాల నృత్యాలు, కార్యకర్తల ఆటపాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.


చింతపర్తి వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యేలు ఆర్‌కే రోజా, చింతల రామచంద్రారెడ్డి

సిగ్గుపడాల్సింది చంద్రబాబే..

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ధ్వజం



పీలేరు : రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైన సీఎం చంద్రబాబు సిగ్గుతో తల దించుకోవాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విమర్శించారు. బుధవారం ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా కలికిరిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, రుణమాఫీ.. అంటూ హామీలిచ్చి విస్మరించారన్నారు. వైఎస్‌ఆర్ హయాంలో పీలేరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సుమారు 50వేల ఇళ్లు మంజూరు చేశారని గుర్తుచేశారు. టీడీపీ నాలుగేళ్ల పాలనలో 500 ఇళ్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. బాబు నిర్వాకాలను గుర్తించి ప్రతి ఒక్కరూ జగనన్న నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, కేవీపల్లె జెడ్పీటీసీ సభ్యుడు జయరామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు..అండగా ఉంటా

సాక్షి ప్రతినిధి, తిరుపతి : 'బాధ పడొద్దు తల్లీ.. ధైర్యంగా ఉండు. మీ కుటుంబానికి అండగా ఉంటాం. పిల్లల్ని బాగా చదివించండి..' అంటూ విపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చింతపర్తిలో మృతిచెందిన రైతు చింతల పార్థవరెడ్డి కుటుంబాన్ని ఓదార్చారు. బుధవారం పీలేరు నియోజకవర్గంలోని చింతపర్తిలో ప్రజా సంకల్పయాత్ర సాగింది. ఇదే గ్రామానికి చెందిన రైతు చింతల పార్థవ రెడ్డి (46) లివర్ సిర్రోసిస్ వ్యాధితో మంగళవారం మృతిచెందారు. బుధవారం ఉదయం అంతిమ యాత్రకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో ఇంటి ముందుగా పాదయాత్ర వెళ్తున్న విపక్షనేత జగన్మోహన్‌రెడ్డికి స్థానికంగా ఉండే పార్టీ నాయకులు విషయాన్ని వివరించారు. రోడ్డు మీద కొచ్చిన పార్థవరెడ్డి కుమార్తె జయశ్రుతి, జననేతను కలిసి తన తండ్రి మరణించిన విషయాన్ని వెల్లడించింది. భౌతికకాయం ఇంట్లోనే ఉన్నట్లు తెల్సుకున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంటనే ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి రోడ్డు దిగి పార్థవ రెడ్డి ఇంట్లోకి వెళ్లారు. భౌతికకాయానికి నివాళులర్పించారు. పక్కనే ఉన్న పార్థవ రెడ్డి భార్య నీలిమను పలకరించి ధైర్యం చెప్పారు. పిల్లలు జయశ్రుతి, కార్తీక్‌ను పలకరించి, ఓదార్చారు. పిల్లల చదువులు పూర్తయ్యాక ఉద్యోగాలు కల్పించాలని పక్కనే ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డికి సూచించారు.


పార్థవరెడ్డి కుమార్తెతో మాట్లాడుతున్న జననేత

ఉద్యోగ భద్రత కల్పించండి సార్!

పలమనేరు: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఊటా క్యాప్) నేతలు జననేతకు విన్నవించారు. కలికిరి జేఎన్‌టీయూ వద్ద వారు ఆయనకు వినతిపత్రాన్ని అందించారు. రాష్ట్రంలోని 14 జేఎన్‌టీయూల్లో మొత్తం 1,500 మంది కాంట్రాక్టు ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారని, ఉద్యోగ భద్రత అంశంపై తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.


సమస్యలు తెలుపుతున్న ఊటా క్యాప్స్ నేతలు

చీరకట్టిన అభిమానం



పీలేరు కో–ఆప్షన్ సభ్యుడు హబీబ్‌బాషా, ఎంపీపీ హరిత ఆధ్వర్యంలో 500 మంది మహిళలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిహ్నాలు కలిగిన చీరలు ధరించి గండబోయనపల్లె వద్ద జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో వీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వాల్మీకిపురం

మంగళకరంగా..



ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అడుగడుగునా హారతులిచ్చి, తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. చింతపర్తి శివారులో ఆయన బసచేసిన చోటు నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. చింతపర్తి మీదుగా యాత్ర సాగుతుండడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అభిమానులు చుట్టుముట్టడంతో పాదయాత్ర కాస్త ఆలస్యమైంది. ఎక్కడికక్కడ మహిళలు హారతులు పడుతూ, దిష్టి తీస్తూ ఆత్మీయ స్వాగతం పలికారు.

- బి.కొత్తకోట

సంకల్ప యాత్రికుడికి సలాం



వాల్మీకిపురం మండలం గండబోయనపల్లెలో జగన్మోహన్‌రెడ్డికి ముస్లింలు సాదరంగా స్వాగతం పలికారు. మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో అందిన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్ లబ్ధిని గుర్తుచేసుకున్నారు. గండబోయనపల్లె మదీనా మసీదు ఎదుట జననేత రాక కోసం రహదారిపై పూలు పరచి అభిమానాన్ని చాటుకున్నారు. తమకు జగన్మోహన్‌రెడ్డి అంటే ఎంతో అభిమానమని, అందుకే ఇలా చేశామని ముస్లింలు సంతోషం వ్యక్తం చేశారు.

-బి.కొత్తకోట

స్వాగతం.. వినూత్నం



జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు కలికిరి సమీపంలోని ఓ ప్రైవేటు డెయిరీ వద్ద విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. చిత్తూరుకు చెందిన తనీష్ పార్టీ పతాకాన్ని చేతబట్టి గుర్రంపై వస్తుండగా విద్యార్థి విభాగం కార్యకర్తలు అతన్ని అనుసరించడం కన్పించింది.

-బి.కొత్తకోట

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు ప

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంక

ప్రజా సంకల్ప
యాత్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



...భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



...ల్లో...

...ాంగిస్తా!


మెరిసిన సంతోషం

...రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



...కల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం :
చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

గండబోయనపల్లె శివారులో
పాదయాత్రగా వస్తున్న
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రుణమాఫీ పేరుతో దగా


బ్యాంకు నోటీసుతో రమణారెడ్డి

తంబళ్లపల్లె : రుణమాఫీ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగా చేశాడని జన్మభూమి గ్రామసభలో ఓ రైతు ఆవేదన వెళ్లగక్కారు. బుధవారం అన్నగారిపల్లె లో(దిగువపాళెం)లో జరిగిన గ్రామసభలో రైతు టి.రమణారెడ్డి బ్యాంకు నోటీసులు అధికారులకు చూపుతూ తన ఆవేదన వ్యక్తపరిచాడు. 2010 ఏప్రిల్‌లో అప్పు నెం.116 తో సొసైటీ బ్యాంకులో రూ.24,698 పంట రుణం తీసుకున్నానన్నాడు. రుణమాఫీ హామీతో రద్దు అవుతుందని ఎంతో ఆశపడ్డానని, ఆశలు నిరాశలయ్యేలా వడ్డీకి వడ్డీ పెరిగి ప్రస్తుతం రూ.41,460 చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు పంపారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను అప్పు తీర్చే స్థితిలో లేనని అధికారులకు అర్జీ సమర్పించారు.

నలుగురిని బతికించినవాడే మనిషి

– పీటీసీ రక్తదాన శిబిరంలో డీఐజీ ప్రభాకర్‌రావు


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఐజీ, పీటీసీ ప్రిన్సిపల్

చంద్రగిరి: తనకోసమే కాకుండా చుట్టూ ఉన్న నలుగురిని బతికించినవాడే నిజమైన మనిషి అని అనంతపురం రేంజ్ డీఐజీ జొన్నలగడ్డ ప్రభాకర్‌రావు అన్నారు. మండల పరిధిలోని పోలీసు ట్రెనింగ్ కళాశాల(పీటీసీ)లో ప్రిన్సిపాల్ సూర్య భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన డీఐజీ మాట్లాడుతూ పోలీసు వృత్తిలో కొనసాగుతూ సామాజిక సేవా దృక్పథంతో రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. గత ఏడాది పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో రాష్ట్ర వ్యాప్తంగా 7వేల యూనిట్ల రక్తదానం చేసినట్లు చెప్పారు. దాంతో ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టవచ్చునని తెలిపారు. ప్రిన్సిపల్ సూర్యభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా 130 యూనిట్లను మోడల్ బ్లడ్ బ్యాంకుకు, 134 యూనిట్లను తిరుపతి ప్రసూతి వైద్యశాలకు అందించినట్లు చెప్పారు. అనంతరం డీఐజీ ప్రభాకర్‌రావును ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ మునిరాజ, డీఎస్పీలు నాగరాజరెడ్డి, డి, నాగరాజ, అల్లబక్ష్ రామరాజు, సీఐలు, ఎస్‌ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COACHING
■ SI, గ్రూప్ II, IV, VRO, కానిస్టేబుల్, SSC, Bank పరీక్షలకు తిరుపతిలో ఉచిత శిక్షణ బిగ్ లెర్నింగ్స్. M.R.Palli, Tirupati, Contact: 76809 66718. [T-193]

FREE DEMO
■ SAP ABAP Free Demo on 6th January 2018 @ 4 PM MJ Ziontech IT Solutions, Opp: Jagajeevan Park, Kesavayanagunta Tirupathi: 9618598844 [T-0890797]

DIRECT FINAL YEAR
■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9032030124,125, [T-2600]

DISTANCE EDUCATION
■ B.Tech, M.Tech, Diploma, B.A, B.Com, B.Sc, BBA, BCA, MBA, MCA, M.Phil (Part time). Maruthi Academy, Tirupathi : 90320 30146, 93924 54581. [NA-1243]

Real Estate

FLAT FOR SALE
■ తిరుపతి, K.T.రోడ్డులో లక్ష్మిఅపార్ట్‌మెంట్ నందు అన్ని వసతులు గల 2 BHK కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్రః 9515125854, 9885634077. [T-881994]

FOR SALE
■ చిత్తూరు జిల్లా ఐరాల మండలం కాణిపాకం-పూతలపట్టు మార్గమధ్యలో ఐరువారపల్లి గ్రా. శేషమ్మ చెరువు దగ్గర మెయిన్‌రోడ్‌కి 10ఎ.ల మామిడితోపు నీటి సౌకర్యంతో అమ్మబడును. 9441096272, 9440703168. [T-0890790]

PLOTS FOR SALE
■ తిరుచానూరు బ్రాహ్మణపట్టు వద్ద TTD ల్యాండ్స్ ప్రక్కన Tuda అప్రూవల్ ప్లాట్స్ సేల్స్‌కు కలవు. Sqft Rs.650 మాత్రమే. Jan 3 నుండి15 తేదీ వరకు Plot Book చేసుకున్నవారికి 1/2 Kg వెండి ఫ్రీ. ✆ 9000185213, 9885548822. [T-194]

■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2590]

Services

బంగారం కొనబడును
■ బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ.2900/- వివరాలకు సంప్ర: 939839489, 9700312405 [T-6960]

■ బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. &విడిపించి ఇతర సంస్థలో కుదువపెట్టబడును. గ్రా॥ ధర రూ.2900 (క్యారెట్లను బట్టి) సంప్ర : 9505906444. [T-0890898]

BEAUTY CARE


■ క్లాసిక్, గోల్డ్ బ్యూటీ క్రీం వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్‌ఫిట్ ఆయిల్స్ (450/-) బాత్ పౌడర్‌కు ఆర్థిక స్థోమత కల్గిన ఏరియా డీలర్స్ సంప్ర: 9866966117. [T-0890600]



BUSINESS SERVICES



BUSINESS OFFER
■ మెట్రో ఎంటర్‌ప్రైజెస్: తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మిషన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 9885604905 [G-676397]

■ మైనపు వత్తులు తయారు చేసి అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీనివాసా కాండిల్స్ & డాల్స్. ఫోన్ : 99404 68903 / 73974 93501. [V- 688780]

పుట్టగొడుగుల పెంపకం మష్రూమ్స్ డీలర్‌షిప్
■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : పంపిణీకు, మష్రూమ్ సప్లయ్ చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-699311]


HEALTHCARE


AYURVEDA
■ శృంగార సమస్య శీఘ్రస్ఖలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

HEALTH CARE


DIABETOLOGIST
■ డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీస్పెషాలిటీ డయాబెటిస్ సెంటర్, డా॥ కె.భువనేష్, Consultant Diabetalogist,షుగరువ్యాధి నిపుణులు, భవానీ నగర్,తిరుపతి, 0877-2226533. [T-0890595]



OBESITY


WEIGHT LOSS
■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

Wanted

■ చిత్తూరు,తిరుపతి నగరల్లోని ప్రముఖ బ్రాండెడ్ బట్టల షోరూంలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్‌మెన్ కావలెను, స్థానికులకు ప్రాధాన్యత. 9652364599, 9441391633. [T-0941561]

■ సరైన ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారా! ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. సంప్ర: Grow Center, Opp. Palani Theater, R.C.Road, Tirupati. ✆ 9177763174, 7032649950 [T-0890599]

■ తిరుపతిలోని ప్రముఖ మెన్స్ సెలూన్‌లో పనిచేయుటకు హేర్ కటింగ్, బ్యూటీషన్‌పై అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 9966608822, 9533333613 [T-881999]

■ సూర్యహాస్పిటల్‌లోపనిచేయుటకు ANM/ GNM సిస్టర్స్PROలు ఫార్మసిస్టులు,ఆయమ్మలు&Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం.రెడ్డి & రెడ్డికాలని,తిరుపతిః9502194848,9 247799341. [T-0890850]

■ ఆర్యవైశ్య నిరుద్యోగులకు ఉపాధి కల్పన. విద్యార్థులకు వ్యాపారం చేసుకునే వారికి పెట్టుబడి అవకాశం కల్పించబడును. శ్రీఆర్య వైశ్య సేవా సంఘ గుంటూరు.email:thegandhimargh@gmail.com 9491942897 [G-676379]

■ Wanted boys for Recovery to my Ltd. Company Q: Degree, Two Wheeler is must. Tractor and Car Drivers is must. Salary: Negotiable Cell: 8008072081, Good Physic [T-0890668]

■ తిరుపతినందు క్యాడ్‌బరీ ఏజన్సీలో పనిచేయుటకు TATA Ace డ్రైవర్ (జీ:9,000), డెలివరీ బాయ్స్ (జీ:7000) కావలెను. నియర్ ఓల్డ్ వెంకటేశ్వర థియేటర్, తిరుపతి,✆ 9885175057. [T-6196]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+ బో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■ Wanted Receptionist, Un Married Below 20yrs Q/F below Tenth, Timings 9.30 AM to 7.30 P.M, 6000 P/M. Central Park, Thilak Road, Tirupati, 7013450339. [T-953]

■ పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. MNM పెట్రోల్ బంక్, Opp. హోటల్ బ్లిస్, రేణి గుంట రోడ్, తిరుపతి, జీతం:7,500. ✆ 9849043718. [T-6958]

■ హోటల్‌లో తిరుపతి నందు పనిచేయుటకు ఆడపనివారు & పురుషులు హెల్పర్స్,అసిస్టెంట్స్ అర్జెంటుగా కావలెను. ✆ 9704906250, 9182023979. [T-6954]

■ Wanted Receptionist & Students Councillors. Sal: Up to 12000 K PM, Qual: Any Degree, 2011-2017 Pass Outs, Balaji Colony, Tirupati. Cell: 9966557583 [T-195]

■ జాబ్ గ్యారెంటీ మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టీం లీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం + మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■ గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■ వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

■ తిరుపతిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతంః 6500, 7500, Age: 18 to 45 సం.లు. సంప్రదించండి సెల్ః 9032224442. [T-3043]

■ Part / Full Time Online Computer Jobs. Just Typing Words. Earn - 6000/- to 15500/-pm. Daily Payments. Contact : Cell : 91003 58988, Tirupati. [NA-8575]

■ తిరుపతి, మదనపల్లి, రాయచోటి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్, బాడీగార్డ్స్ కావలెను. సంప్రః 99593 16632, 93987 24225 [G-676339]

■ AN ISO సర్టిఫైడ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ శ్రీ సిటీ తడ నందు పనిచేయుటకు SO, ASO & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గంటలు, భోజనం ఫ్రీ, నెట్ జీతం: SG Rs. 10400/-, సం॥ Action & Projection Security force, Survey No. 30/5A, 31/9, No. H1, NH-5, Gururaghavendra Complex, 1st Floor, Tada, SPSR Nellore Dist, AP-524401. Ph: 9010320486, 9959529922. [HA-15203]

■ మీ ఇంటివద్దనే వుంటూ రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా పోస్టల్ కవర్స్‌పై అడ్రసులు వ్రాస్తు వారం వారం అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. Ph: 97032 47369 [G-683]

■ జిల్లాలో సూర్య కంపెనీ (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమో (P/F). A: 17 to 25. నోఫీజు, రూంఫ్రీ. 95158 55124, 98859 23200 [R-0980640]

■ మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57729. [V- 306]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రెండోరోజూ నిరసనల పర్వం

■ తూతూమంత్రంగా జన్మభూమి సభలు

సాక్షి నెట్‌వర్క్‌: జిల్లాలో నిర్వహిస్తున్న జన్మభూమి సభల్లో నిరసనల పర్వం కొనసాగుతోంది. చాలా పేలవంగా సభలు జరుగుతున్నాయి. చాలాచోట్ల కనీసం అధికార పార్టీ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనకపోవడం గమనార్హం. జనం లేకపోవడంతో తూతూమంత్రంగా సభలు కానిచ్చేస్తున్నారు.

- నగరి 4వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్సీ చేతుల మీదుగానే పింఛన్లు ఇవ్వాలంటూ రెండు రోజులుగా ఆపేసి బుధవారం జరిగిన జన్మభూమిలో అందించారని వైఎస్సార్‌ సీపీ నాయకులు ఆరోపించారు. దీనిపై నాలుగో వార్డు పింఛన్ల పంపిణీదారు బాబు వివరణ ఇస్తూ టీడీపీ నాయకులు తన వద్ద నుంచి అక్విటెన్స్‌ తీసుకున్నది నిజమే అన్నారు. అయితే 50 మందికి తాను పెన్షన్‌ పంపిణీ చేశానని తెలిపారు.
- విజయపురం మండలం శ్రీహరిపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన జన్మభూమి సభకు జనం రాకపోవడంతో అదే పాఠశాల విద్యార్థులను కుర్చీల్లో కూర్చోబెట్టారు. వారికి అక్కడ ఏమి జరుగుతుందో తెలియక దిక్కులు చూస్తూ కూర్చున్నారు. టీడీపీ నాయకులు సైతం ఈ కార్యక్రమానికి రాకపోవడం గమనార్హం.
- సమస్యలు పరిష్కరించని జన్మభూమి గ్రామసభలు ఎందుకంటూ తిరుపతి రూరల్‌ మండలం పాడిపేట ఎంపీటీసీ సభ్యుడు తిరుమలయ్య అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. కొత్తూరు, పాడిపేట, ముండ్లపూడి పంచాయతీల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ఇచ్చిన అర్జీలకే దిక్కులేదని, తీసుకోవడమే తప్ప పరిష్కరించిన పాపాన పోలేదని అన్నారు.
- పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతిపై వైఎస్సార్‌ సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సౌకత్‌ ఆలీ అధికారులను నిలదీశారు. అధికార పార్టీ నేతలు, అధికారులు కలిసి మండలంలో కోట్లాది రూపాయలను కాజేసినా వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.
- నగరి పట్టణంలోని 3, 4 వార్డుల్లో జరిగిన జన్మభూమి సమావేశాలను చైర్‌పర్సన్‌ కె.శాంతి బహిష్కరిస్తున్నట్లు జనం మధ్యలో నుంచి ప్రకటించారు. ఇది ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా అధికార పార్టీ కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమి కమిటీ సభ్యులంతా కేసులున్నవారని, వారితో పాటు తాము కూర్చోలేమని ఆమె మధ్యలోనే వెళ్లిపోయారు.



నైనారుకండ్రిగలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



శ్రీహరిపురం జన్మభూమిలో విద్యార్థులు

వేడుకగా శక్తిఅమ్మ జన్మదినోత్సవం



శక్తి అమ్మ ఆశీస్సులు అందుకుంటున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వేలూరు: వేలూరు సమీపంలోని శ్రీపురం బంగారుగుడి పీఠాధిపతి శక్తి అమ్మ 42వ జన్మదినోత్సవం బుధవారం ఉదయం వేడుకగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు పీఠంలో శ్రీగణపతి, సర్వ మంగళ నారాయణి, ఆయుష్‌ హోమం, 10 గంటలకు పూర్ణాహుతి పూజలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు శక్తి అమ్మకు వేద మంత్రాల నడుమ పాద పూజ, పలు పుష్పాలతో అభిషేకం, మంగళ హారతి నిర్వహించారు. పూజా కార్యక్రమంలో వైఎస్సార్‌ సీపీ ఆంధ్రప్రదేశ్‌ ప్రధాన కార్యదర్శి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వాలాజ ధన్వంతరి ఆరోగ్య పీఠం పీఠాధిపతి డాక్టర్‌ మురళీధర స్వామిజీ, కలవై సచ్చిదానంద స్వామిజీ, టీటీడీ మాజీ చైర్మన్‌ చదలవాడ కృష్ణమూర్తి, శ్రీవారి ఆలయ ఓఎస్‌డీ డాలర్‌ శేషాద్రి, బంగారుగుడి మేనేజర్‌ సంపత్, నారాయణి ఆస్పత్రి డైరెక్టర్‌ బాలాజీ పాల్గొన్నారు.

ముద్రగడకు కాపునేతల స్వాగతం



ముద్రగడకు జ్ఞాపిక అందజేస్తున్న కాపునేతలు

తిరుపతి కల్చరల్‌: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం బుధవారం రాత్రి తిరుపతికి విచ్చేసిన సందర్భంగా ఆ సామాజిక వర్గం నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. హోటల్‌ సింధూరి పార్క్‌కు చేరుకున్న ఆయనకు కాపునేతలు శాలువ కప్పి, జ్ఞాపికలతో సన్మానం చేశారు. స్వాగతం పలికినవారిలో హోటల్‌ సింధూరి పార్క్‌ అధినేత వెంకయ్య, తిరుపతి బలిజ సంఘం నగర ఉపాధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్, నగర ప్రధాన కార్యదర్శి బండ్ల లక్ష్మీపతి, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి రమణమ్మ, రమ, సుబ్బలక్ష్మి ఉన్నారు.

సీనియర్‌ హెచ్‌ఎం, ఎంఈఓల పేర్లు పంపండి

చిత్తూరు ఎడ్యుకేషన్‌: జిల్లాలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న సీనియర్‌ ఎంఈఓలు, హెచ్‌ఎంల పేర్లను నివేదికల రూపంలో పంపాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు బుధవారం ఆదేశాలిచ్చారు. ఈ నెల 8వ తేదీ లోపు రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయనికి జిల్లాపరిషత్, గవర్నమెంట్‌ పాఠశాలల్లో పనిచేస్తున్న సీనియర్‌ హెచ్‌ఎంల పేర్లను తప్పనిసరిగా పంపాలన్నారు. ఆ నివేదికల ఆధారంగా జిల్లాలోని డీవైఈఓ పోస్టులను ఎఫ్‌ఏసీ డీవైఈఓలుగా సీనియర్లను నియమించనున్నట్లు తెలిసింది.

నేల ఆరోగ్యంతోనే అధిక దిగుబడులు



మట్టి నమూనాలు సేకరిస్తున్న శాస్త్రవేత్తలు

యూనివర్సిటీక్యాంపస్‌: నేలల ఆరోగ్య పరిరక్షణతోనే అధిక దిగుబడులు సాధ్యమని ప్రాంతీయ పరిశోధన కేంద్రం పరిశోధన సహ సంచాలకులు టీసీఎం నాయుడు అన్నారు. తిరుపతిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో బుధవారం నేలల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్‌జీఓ సంఘం ప్రతినిధులు, ప్రాజెక్ట్‌ అసిస్టెంట్లు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సులో టీసీఎం నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నేల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సి ఉందన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి, నేల సారం ఆధారంగా పంటల సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. ప్రొఫెసర్‌ గిరిధర్‌ కృష్ణ మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించడానికి ఎరువుల యాజమాన్యం అవసరమన్నారు. అనంతరం మట్టి నమూనా సేకరణపై క్షేత్ర పర్యటన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ప్రాజెక్ట్‌ అసిస్టెంట్‌ మేనేజర్‌ మధుసూదన్, శాస్త్రవేత్తలు కృష్ణారెడ్డి, నాగమాధురి, వెంకటరామమునిరెడ్డి పాల్గొన్నారు.

పచ్చదనం పెంపునకు కృషి



డీఎఫ్‌ఓ శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్‌: జిల్లాలో పచ్చదనం పెంపునకు కృషి చేస్తున్నట్లు సోషల్‌ ఫారెస్టు డీఎఫ్‌ఓ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 1.60 కోట్ల మొక్కల పంపిణీ చేయడానికి ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రాష్ట్రంలోనే జిల్లాను పైలట్‌ ప్రాజెక్టు తీసుకుని రాశి, నక్షత్ర వనాల కింద 12 రాశులు, 27 నక్షత్రాల వారికి సంబంధిత మొక్కలు ఇవ్వనున్నమన్నారు. రాశులు, నక్షత్రాల పరంగా మొక్కలు పెంచితే మంచిదన్నారు. ఈ విషయంపై దేవాదాయశాఖ అధికారులతో చర్చించామన్నారు. ఆలయాలకు మొక్కలు పంపిణీ చేయనున్నామని, ఆసక్తి ఉన్న వారు డీఎఫ్‌ఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. త్వరలో ఇంటికో కొబ్బరి మొక్క పంపిణీ చేస్తామని తెలిపారు. జీడి మామిడి మొక్కలు ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే మాఘమాసంలో దేవాలయాల ద్వారా భక్తులకు తులసీ మొక్కలు అందజేయనున్నమన్నారు. పల్లెవనం కార్యక్రమానికి జిల్లాలో 50 పల్లెలను ఎంపిక చేశామన్నారు. పంచాయతీ స్థలం ఒక హెక్టార్‌ ఉంటే మొక్కల పెంపకం, సిమెంటు బల్లలు, ఆటలు ఆడుకోవడానికి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ నెల 7వ తేదీ సోమలలో పల్లెవనం ప్రారంభిస్తామన్నారు. ఇతర వివరాలకు 08572-233670 నంబరులో సంప్రదించాలని వివరించారు.

సిరికళ నెక్లెస్‌ డ్రా విజేత హైందవి



లక్కీడిప్‌ డ్రా తీస్తున్న అదనపు కమిషనర్‌ శ్రీదేవి

తిరుపతి కల్చరల్‌: వీవీ మహల్‌ రోడ్డులోని సిరికళ షాపింగ్‌ మాల్లో బుధవారం రాత్రి నిర్వహించిన నెక్లెస్‌ లక్కీడిప్‌ డ్రాలో తిరుపతికి చెందిన జి.హైందవి విజేతగా నిలిచారు. న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా తిరుపతి, ఒంగోలు, నెల్లూరుకు సంబంధించిన సిరికళ షాపింగ్‌ మాల్స్‌లో ఆరు వారాలు ఆరు బంగారు నెక్లెస్‌ల బంపర్‌ ఆఫర్‌ ప్రకటించారు. ఇందులో భాగంగా తిరుపతి సిరికళ షాపింగ్‌ మాల్లో చేపట్టిన మూడవ లక్కీడిప్‌ డ్రాకు ముఖ్య అతిథిగా తిరుపతి మున్సిపల్‌ కార్పొరేషన్‌ అదనపు కమిషనర్‌ ఎం.శ్రీదేవి హాజరై విజేతను ఎంపిక చేశారు. తిరుపతికి చెందిన జి.హైందవి విజేతగా నిలిచి బంగారు నెక్లెస్‌ను గెలుచుకున్నారు. మొదటి డ్రాలో విజేతగా నిలిచిన తిరుపతికి చెందిన ఎస్‌.శ్యామలకు ఆమె బంగారు నెక్లెస్‌ అందజేశారు. సిరికళ షాపింగ్‌ మాల్‌ మేనేజర్లు శేషు, సుబ్బారావు మాట్లాడుతూ అధునాతన వస్త్రాలను పండుగ సందర్భంగా సరసమైన ధరకు అందిస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి సీకాంలో కామర్స్‌ ఎగ్జిబిషన్‌

యూనివర్సిటీ క్యాంపస్‌: సీకాం డిగ్రీ కళాశాలలో గురువారం నుంచి కామర్స్‌ ఎగ్జిబిషన్‌ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కరస్పాండెంట్‌ టీ.సురేంద్రనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 'టూర్‌ దే కామర్స్‌ 2.0' పేరిట నిర్వహించే ఈ కార్యక్రమం నాలుగు రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎస్వీయూ మాజీ వీసీ మురళి, రిజిస్ట్రార్‌ అనురాధ హాజరవుతారని తెలి పారు. వివిధ కళాశాలల నుంచి 20 వేల మంది విద్యార్థులు రానున్నట్లు తెలిపారు.

రామ్‌రాజ్‌ కాటన్‌ షోరూం ప్రారంభం



తిరుపతి ఎయిర్‌పోర్ట్‌ వద్ద బుధవారం రామ్‌రాజ్‌ కాటన్‌ ఎక్స్‌క్లూజివ్‌ షోరూంను ప్రారంభించారు. తిరుపతి ఎయిర్‌పోర్ట్‌ డైరెక్టర్‌ పుల్ల ప్రారంభించారు. అసిస్టెంట్‌ కమాండెంట్‌ మొదటి కొనుగోలు చేశారు. - తిరుపతి



ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా చింతపర్తిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో కలసి నడుస్తున్న వైఎస్సార్ సీపీ చిత్తూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లె శ్రీనివాసులు

వినియోగదారుల ఆదరణే ముఖ్యం

- మెరుగైన సేవలు అందిస్తాం
- బీఎస్ఎన్ఎల్ డీఈ చిరంజీవి రెడ్డి

సాక్షి ఇంటర్వ్యూ



చిరంజీవి రెడ్డి

చిత్తూరు కార్పొరేషన్:

వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడమే తమ ధ్యేయమని బీఎస్ఎన్ఎల్ డీఈ చిరంజీవి రెడ్డి అన్నారు. ఆయన బుధవారం 'సాక్షి' నిర్వహించిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న: వినియోగదారులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు...?

డీఈ: నూతనంగా ఎన్‌జీఎన్ (నెక్ట్స్ జనరేషన్ నెట్‌వర్క్) కింద చిత్తూరులోని సంతపేట, గిరింపేట, కట్టమంచి, ఇంక బంగారుపాళ్యం, అరగొండ, కాణిపాకం ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నాం. వీటి ద్వారా టవర్ నుంచి నేరుగా వినియోగదారుడు ఆ ప్రాంతాల్లో ఉన్నప్పుడు వైఫై ద్వారా నెట్ వాడుకోవచ్చు. ఆ బిల్లును అతడు రీచార్జ్, బ్రాడ్‌బ్యాండ్ బిల్లుతో చెల్లించవచ్చు. కస్టమర్స్ తొలుత కార్యాలయానికి వస్తే వైఫై సేవలు అందే విధంగా మొబైల్ యాక్టివేషన్ చేస్తాం.

ప్రశ్న: బీఎస్ఎన్ఎల్‌కు ప్రజల ఆదరణ ఏలా ఉంది.?

డీఈ: గతంలో కన్నా ఆదరణ పెరిగింది. టెలికాం రంగంలో మొదటి నుంచి సంస్థ కాలానుగుణంగా పోటీని తట్టుకొని సేవలు అందిస్తోంది. గత ఐదేళ్లలో పోలిస్తే ఇప్పుడు వినియోగదారులు పెరిగారు. వారికి సేవాలోపం లేకుండా చూస్తున్నాం.

ప్రశ్న: డివిజన్‌లో బీఎస్ఎన్ఎల్ ఎన్ని టవర్లు ఉన్నాయి. సంస్థ ఆదాయం ఎంత..?

డీఈ: చిత్తూరు నియోజకవర్గం, తవణంపల్లె, ఐరాల, బంగారుపాళ్యం, పాకాల, పూతలపట్టు, పెనుమూరు, గంగాధరనెల్లూరు, కాణిపాకం, అరగొండ ప్రాంతాలు చిత్తూరు డివిజన్ పరిధిలోకి వస్తాయి. 2జీ టవర్లు 79, 3జీ టవర్లు 54 ఉన్నాయి. నెలకు దాదాపు రూ.16 కోట్లు ఆదాయం వస్తోంది.

ప్రశ్న: సిగ్నల్స్ సక్రమంగా రావడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయి...?

డీఈ: క్షేత్రస్థాయిలో రోడ్డు మరమ్మతులు, విస్తరణ పనుల వల్ల లైన్లు దెబ్బతింటున్నాయి. వీటికి పరిహారం సైతం సంబంధిత శాఖలు ఇవ్వడం లేదు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నాం. ఇప్పుడంత ఆన్‌లైన్ సిస్టమ్ సర్వీసు డౌన్, లైన్ కట్ అయిన వెంటనే జీఎం నుంచి ఎస్‌డీఈ వరకు మేసెజ్ రూపంలో సమాచారం వస్తుంది. తదనంతరం సిబ్బంది సమస్యను పరిష్కరించిన వెంటనే మరో మేసేజ్ అందుతుంది.

ప్రశ్న: ప్రసుత్తం డేటా ఆఫర్లు ఏలా ఉన్నాయి.?

డీఈ: ప్రైవేటు సంస్థలతో పోటీ పెరగడం వల్ల వినియోగదారులకు సరసమైన ధరల్లో డేటా ఆఫర్లు ఇస్తున్నాం. ఎస్టీవీ-రూ.429 రీచార్జితో 90 రోజులు వ్యాలిడీటీ, అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజు 1 జీబీ నెట్ ఫ్రీగా వస్తుంది. ఎస్టీవీ-రూ.485తో విట్ అవుట్ రోమింగ్, 90 రోజులు వ్యాలిడిటీ, రోజు వన్ జీబీ నెట్ వాడుకోవచ్చు. ఎస్టీవీ-రూ.666 చెల్లిస్తే 90 రోజులు వ్యాలిడిటీ, రోజు 2 జీబీ నెట్ వస్తుంది. ల్యాండ్‌లైన్ కనెక్షన్ కావాల్సిన వారు ఒక పాస్‌పోర్ట్‌సైజు ఫొటో, ఆధార్ కార్డు జెరాక్స్, రూ.500 ఫోన్ డిపాజిట్‌తో పాటు వారు బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ప్రకారం మొత్తం చెల్లిస్తే రెండు రోజుల్లో కనెక్షన్ ఇస్తాం.

ప్రశ్న: సమస్యల పై ఎవరికి ఫిర్యాదు చేయాలి..?
డీఈ: టోల్ ఫ్రీ నంబరు 198కు ఫోన్ చేయవచ్చు. అలాగే డివిజన్ పరిధిలో అయితే 08572-227600 నంబరుకు కాల్ చేసి సమస్యను తెలియజేయవచ్చు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



ఆటల పోటీల్లో పాల్గొంటున్న బృందావన్ పాఠశాల విద్యార్థులు

చిత్తూరు ఎడ్యుకేషన్: నగరంలో ఉన్న బృందావన్ పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హిళలకు వివిధరకాల పోటీలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ శైలజాకుమారి తెలిపారు. మహిళల చదువు దేశానికి వెలుగు అన్నారు. మహిళల చదువు కోసం మొట్టమొదట పాఠశాలను స్థాపించిన సావిత్రి బాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం ఆ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్లకు ఆటల పోటీలు నిర్వహించారు. అలాగే ఉత్తమ ఉపాధ్యాయినులను సన్మానించారు.

బొమ్మసముద్రం పాఠశాల తనిఖీ

గుడిపాల: పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని ఉప విద్యాశాఖాధికారి విజయేంద్రరావు అన్నారు. బొమ్మసముద్రం ప్రభుత్వ హైస్కూల్‌ను బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసంకల్ప కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్-1 ప్రశ్నపత్రంపై అవగాహన కలిగించారు. సమ్మేటివ్-2 ప్రశ్నపత్రం డీగ్రేడ్ విద్యార్థుల కోసం రూపొందిస్తున్నట్లు చెప్పారు.విద్యార్థులకు అందిస్తున్న వసతులపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు హసన్‌బాషా పాల్గొన్నారు.

నేడు గణిత సదస్సు

చిత్తూరు ఎడ్యుకేషన్: ఏపీ శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన గణిత దినోత్సవం నిర్వహించనున్నట్లు డీఈఓ పాండురంగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్‌లో నిర్వహించనున్న ఈ సదస్సులో గణితం, వేద గణితం, అబాకాస్ పరిచయం, గణిత అష్టావధానం, ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- డీఈకు వినతిపత్రం అందిస్తున్న విద్యుత్ ఉద్యోగులు



డీఈ బాలకృష్ణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

చిత్తూరు కార్పొరేషన్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను దశలవారీగా క్రమబద్ధీకరించాలని విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం డివిజనల్ కార్యదర్శి హేమకుమార్ తెలిపారు. స్థానిక రూరల్ డీఈ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో 23 వేల మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నరన్నారు. వీరిని శాశ్వత ప్రాతిపాదికన తీసుకోవాలన్నారు. కాంట్రాక్టర్ ద్వారా కాకుండా సంస్థ ద్వారా నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈ బాలకృష్ణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధ్యక్షుడు రూప్‌కుమార్, వర్కింగ్ అధ్యక్షుడు చిరంజీవి, డివిజనల్ కోశాధికారి సుబ్రమణ్యంరెడ్డి, మధుసూదన్, సంయుక్త కార్యదర్శి బాలాజీ, కిరణ్‌కుమార్, భారతి, నాయకులు పాండు, జ్యోతిష్‌కుమార్, నూర్దీన్ బాషా, నారాయణస్వామి, హేమపతి, కిరణ్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్స్ కార్యాలయం వద్ద..

తమ సమస్యలను పరిష్కారించాలని విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆపరేషన్స్ డీఈ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమానపనికి సమానవేతనం ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగమివ్వాలని డిమాండ్ చేశారు. బిల్ కలెక్టర్లు, మీటర్ రీడర్లుకు పీస్‌రేటు రద్దు చేసి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. అనంతరం డీఈ వాసురెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్, నరేష్, యుగంధర్, హేమ, మోహన్‌సాయి, జయ, సురేష్, స్వరూప, ప్రమీల, సుమ, అనిత, కుసుమ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

7న నగరలో నృత్య పోటీలు

చిత్తూరు కల్చరల్: ప్రజాహిత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7న శాస్త్రీయ నృత్యం- శాస్త్రీయ సంగీత పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు రాజరత్నం రెడ్డి తెలిపారు. స్థానిక పొన్నియమ్మ ఆలయంలో సాయంత్రం 3.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 99082749278ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

వెండితెర తెలుగు/తమిళం



ఎంఎస్ఆర్	:	ఎంసీఏ
చాణుక్య	:	ప్రాజెక్టు – 2 (ఇ)
విజయలక్ష్మి	:	జూమంజీ – 2
దేవి	:	ఒక్క క్షణం
రాఘవ	:	2 కంట్రీస్
ఆనంద	:	వేలక్కారన్ (త)
గురునాథ	:	హలో
వెంకటేశ్వర	:	సక్కపోదు రాజా (త)

కాగుతున్న నూనె ధరలు

- దిగుమతి పన్ను పెంపుతో లీటరుకు రూ.5 వరకు పెరుగుదల
- గగ్గోలు పెడుతున్న సామాన్యులు



చిత్తూరు రూరల్: మంట లేకుండానే వంట నూనె సలసల కాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ప్యాకెట్‌కు రూ. 5 వరకు పెరగడంతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూనె ధర పెరుగుదల తమ వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపుస్తోందని దుకాణదారులు వాపోతున్నారు. ఇప్పటి వరకు దిగుమతి సుకం 5 శాతం ఉండగా కేంద్ర ప్రభుత్వం తాజాగా 20 శాతానికి పెంచింది. ఫలితంగా నూనెధరలకు రెక్కలొచ్చాయి. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలకు ఈ నిర్ణయం అశనిపాతంగా మారింది. నియోజకవర్గంలో సుమారు రోజుకూ నూనె వాడకం 15 వేల లీటర్లు ఉంటుందని భావిస్తున్నారు.

చిరు వ్యాపారులు కుదేలు..

నూనె ధర పెరగడంతో చిరు వ్యాపారులు కుదేలయ్యారు. ముఖ్యంగా చిన్న హోటల్స్, తినుబండారాల వ్యాపారులపై తీవ్ర ప్రభావం పడుతోంది. దీంతో వారందరూ ధరలు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడంతో చివరకు ఆ భారం ప్రజలపైనే మోపనున్నారు. దీనికితోడు కల్తీ నూనెలు వాడే అవకాశం కూడా ఎక్కువేనని ప్రజలు వాపోతున్నారు.

ధరలు ఇలా..

రకం	10 రోజుల క్రితం	ప్రస్తుతం
పామోలిన్	రూ. 65	రూ. 70
సన్‌ఫ్లవర్	రూ.80	రూ.85
కాటన్	రూ. 82	రూ. 87
వేరుశనగ	రూ.83	రూ. 88

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. **అనుబంధ విసర్జకావయవాలు**
i) **ఊపిరితిత్తులు:** CO_2, నీటి ఆవిరి
ii) **చర్మం:** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) **కాలేయం:** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) **పెద్దపేగు:** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపోడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).



BANK
POs, Clerks
Special
Reasoning

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒



∴ U is the daughter of Y ⇒




Y is the only child of D and D is married to X ⇒



D is the sister of P ⇒ D —— P

∴ X is a male


Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి








ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.


దారి కనుక్కోండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

సౌత్‌జోన్ హాకీ పోటీలకు ఎస్వీయూ జట్టు

తిరుపతి స్పోర్ట్స్ : మొట్టమొదటి సారిగా అంతర్ విశ్వ విద్యాలయాల హాకీ పోటీల్లో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొననుంది. ఈమేరకు 16 మందితో కూడిన మహిళా జట్టును ఎంపిక చేసినట్టు ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి చిదంబరంలోని అన్నామలై వర్సిటీలో అంతర్ వర్సిటీల సౌత్ జోన్ మహిళల హాకీ పోటీలు జరుగనున్నాయని తెలిపారు. ఎంపికైన జట్టులో సి.శ్రావణి (ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ తిరుపతి), దివ్య, లలిత (సీకాం డిగ్రీ,పీజీ కాలేజ్ తిరుపతి), మీనా (డాక్టర్ ఆర్‌సీ రెడ్డి డిగ్రీ కళాశాల తిరుపతి), నాగేశ్వరి, ద్రాక్షాయణి, మహేశ్వరి (గేట్ డిగ్రీ కళాశాల తిరుపతి), నర్మిష, మౌనిక, శ్వేత (ఎస్‌పీడబ్ల్యు డిగ్రీ, పీజీ కళాశాల తిరుపతి), ఆర్తన (ప్రభుత్వ డిగ్రీ కళాశాల మదనపల్లె), మౌనిక (బీటీ కళాశాల మదనపల్లె), సరళ, కల్పన, రమ్యశిల్ప, హేమవతి (ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ తిరుపతి) ఉన్నట్టు తెలిపారు. జట్టుకు మేనేజర్‌గా ఎస్పీడబ్ల్యూ డిగ్రీ కళాశాల పీడీ ఎం.ఉషారాణి, కోచ్‌గా మదనపల్లె డిగ్రీ కళాశాల పీడీ డాక్టర్ జీపీ రాజు వ్యవహరిస్తారని తెలిపారు.

భారతీయులకు ఎవరూ సాటిరారు

- వ్యాపార నిపుణులుగా తీర్చిదిద్దవచ్చు
- బూట్ శిబిరంలో నార్త్ ఈస్టైన్ వర్సిటీ అడ్వైజర్ క్రిష్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్టు డైరెక్టర్ లోకనాథం, చిత్రంలో క్రిష్ తదితరులు

తిరుపతి అన్నమయ్య సర్కిల్: భారతీయ విద్యార్థులు వ్యవస్థాపకతలో అధిక సామర్థ్యాన్ని కలిగి ఉంటారని అమెరికాలోని నార్త్ ఈస్టైన్ యూనివర్సిటీకి చెందిన మెంబర్ ఆఫ్ అడ్వైజరీ బోర్డు ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ క్రిష్ నంగెగడ్డ తెలిపారు. బుధవారం పద్మావతి మహిళా వర్సిటీలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సహకారంతో ఐ2ఇ స్మార్ట్ ఐడియా ఆధ్వర్యంలో 'ఔత్సాహిక యువకులను పారిశ్రామికవేత్తలుగా మార్చడం' అన్న అంశంపై బూట్ క్యాంప్‌ను నిర్వహించారు. వర్సిటీ వీసీ దుర్గాభవాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. క్రిష్ మాట్లాడుతూ భారత విద్యార్థులు ప్రపంచ ప్రతిభావంతులైన వారికి ఎక్కడా తీసిపోరని తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చి వ్యాపార రంగంపై అవగాహన కల్పించి విజయవంతమైన వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇటీవలే ఐ2ఇ స్మార్ట్ ఐడియా పిచ్ వింగ్ కాంటెస్ట్‌ను ప్రారంభించిందన్నారు. ఇది వ్యాపార ప్రారంభానికి సంబంధించిన ఆలోచనలను సమర్పించిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తుందని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి వారి ఆలోచనలను ఆచరణలోకి తీసుకుంటుందని పేర్కొన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ ఆలోచనలను ఐ2ఈ స్మార్ట్ ఐడియా పిచ్ విన్‌కాంటెస్ట్‌కు ఈనెల 5వ తేదీ లోగా సమర్పించాలన్నారు. ప్రతిభావంతులను గుర్తించి రూ.5లక్షల వరకు నగదు బహుమతులు ఇస్తామని తెలిపారు. విజేతల పేర్లను ఈనెల 10వ తేదీన ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఆర్.లోకనాథం, ప్రొఫెసర్ కాత్యాయిని, పోగ్రామ్ ఆఫీసర్ శ్రీవల్లికృష్ణన్, వర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో

నేటి నుంచి బ్యూటీషియన్ శిక్షణ

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ నుంచి ఫిబ్రవరి ఐదు వరకు నెల రోజుల పాటు మహిళల కు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. ఆసక్తి ఉన్న మహిళలు వెంటనే పేర్లు రిజిస్ట్రేషన్ చేసు కోవచ్చు. శిక్షణ పొందిన ప్రతి ఒక్క రికి మైత్రీ మహిళ సర్టిఫికెట్ అందజేస్తారు.

శిక్షణ ఇచ్చే అంశాలు..

థ్రెడ్డింగ్, వాక్సింగ్, అడ్వాన్స్ మేనిక్యూర్, అడ్వాన్స్ పెడిక్యూర్, బాడీ బ్లీచింగ్, ఫేస్ ప్యాక్స్, ఫేషియల్స్, హెయిర్ కట్స్, హెయిర్ స్టైల్, హెన్నా అప్లికేషన్, డైఅప్లికేషన్, మేకప్స్, మెహిందీ డిజైన్స్, నెయిల్ ఆర్ట్, శారీ డ్రాపింగ్, హెయిర్‌స్పా, డార్క్ సర్కిల్స్(కళ్ల కింద), హెడ్ అండ్ బాడీ మసాజ్, పింపుల్ ట్రీట్ మెంట్, టెంపరరీ హెయిర్ స్ట్రెయిట్నింగ్, హెయిర్ కటింగ్.

శిక్షణ తేదీలు	: 04-01-2018 నుంచి 05-02-18 వరకు ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు
రిజిస్ట్రేషన్ తేదీలు	: 04-01-2018 నుంచి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 వరకు
ఫీజు	: రూ.2000
రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం	: అనంగా బ్యూటీ పార్లర్, 19-12-274, ఆర్చి రోడ్డు, సిండికేట్ బ్యాంకు దాటిన తర్వాత, బైరాగిపట్టెడ, తిరుపతి
వివరాలకు	: 9553454335/ 9666697219 నంబర్లను సంప్రదించవచ్చు

శ్రీవారి ట్రస్టులకు రూ.6.11 లక్షల విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ట్రస్టులకు బుధవారం రూ.6.11 లక్షలు విరాళంగా అందింది. ఇందులో నిత్యాన్నప్రసాదం ట్రస్టుకు రూ. 2.11 లక్షలు, స్విమ్స్ ట్రస్టుకు రూ.లక్ష, విద్యాదాన ట్రస్టుకు రూ.3 లక్షలు లభించాయి. భక్తులు డీడీలను స్థానిక దాతల విభాగంలో అధికారులకు అందజేశారు.

మహిళలు కుటుంబాలకు ఆదరవు కావాలి

సాక్షి మైత్రి మహిళ



సర్టిఫికెట్లు అందజేస్తున్న సాక్షి రీజినల్ మేనేజర్లు రమేష్‌రెడ్డి, సుబ్బారెడ్డి

తిరుపతి కల్చరల్: స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించి తద్వారా కుటుంబాలకు ఆదరవుగా నిలవాలని, ఆదశగా ప్రతి మహిళ ముందుకు సాగాలని 'సాక్షి' రీజినల్ మేనేజర్ ఎస్.రమేష్‌రెడ్డి, అడ్వర్టైజ్‌మెంట్ రీజినల్ మేనేజర్ డి.సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీకళ కట్ పీసెస్ సహకారంతో కొర్లగుంటలో నెల రోజుల టైలరింగ్ శిక్షణ శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథులు హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ పరిరక్షణలో మహిళలకు సుముచిత స్థానం ఉందన్నారు. నేటి ఆధునిక సమాజంలో కుటుంబ పరిరక్షణతో పాటు తమ వంతు సహకారంతో ఆర్థికాభివృద్ధికి మహిళల ఆదరవు ఎంతో అవసరమని తెలిపారు. ఇంటి వద్దనే ఉంటూ స్వయం ఉపాధితో ఆదాయం పొందవచ్చని చెప్పారు. సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్ వంటి కోర్సులలో శిక్షణ ఇస్తూ వారి ఎదుగుదలకు తోడ్పడుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాక్షి మైత్రి మహిళ ఈవెంట్ ఆర్గనైజర్ టి.చంద్రశేఖర్, శిక్షకురాలు ఎన్.చంద్రకళ పాల్గొన్నారు.





ప్రణయ కలహోత్సవంలో భక్తజనం

అమ్మవార్ల పూల బంతుల దెబ్బకు వెనక్కు వెళుతున్న మలయప్ప

ప్రణయ కోలాహలం

సాక్షి, తిరుమల: తిరుమలలో బుధవారం ప్రణయ కలహోత్సవం కోలాహలంగా సాగింది. తాయార్లు, మలయప్ప మధ్య వినోద భరితంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తులను అలరించింది. వేటకు వెళ్లి వచ్చిన శ్రీవారిని చూసి అమ్మవార్లు కోపగించుకోవడం, శాంతించవలసిందిగా అమ్మవార్లను స్వామివారు ప్రార్థించడం వంటి కార్యక్రమాలతో ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. సాయంత్రం ఆలయ తూర్పుమాడ వీధిలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవార్లు (అమ్మవార్ల తరపున జీయంగార్ ప్రతినిధి) విసిరిన పూలబంతులకు స్వామివారు జడుసుకుని వెనక్కు వెళ్లారు. '' దేవేరులూ కోపగించుకోకండి '' అంటూ స్వామివారు అమ్మవార్లను ప్రార్థించడం, శాంతించిన అమ్మవార్లు స్వామి చెంతకు రావడం అలరించింది. ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, డెప్యూటీఈఓ కోదండ రామారావు, పేష్కార్ రమేష్, గురురాజారావు, రామచంద్ర, నాయక్ పాల్గొన్నారు.

T I R U P A T I C I T Y

www.sakshi.com

సాక్షి సిటీ తిరుపతి

గురువారం 4-1-2018



నేడు రైల్వే జీఎం రాక

తిరుపతి అర్బన్: దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ గురువారం తిరుపతికి రానున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి. కాచిగూడ నుంచి ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లో గురువారం వేకువజాము 3:30 గంటలకు రేణిగుంటకు చేరుకుంటారు. అక్కడి నుంచి అలిపిరి వద్ద గల రైల్వే అతిథి గృహానికి చేరుకుని, స్వల్ప విరామం అనంతరం తిరుమలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతికి చేరుకుని ఓ ప్రైవేటు హోటల్లో జీఎం అధ్యక్షతన నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్(ఎన్‌బీసీసీ), రైల్వే ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఆర్‌ఎల్‌డీఏ), ఇండియన్ రైల్వే స్టేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఆర్‌ఎస్‌డీసీఎల్) విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, టీటీడీకి చెందిన ఇంజినీరింగ్ విభాగాధికారులు, మున్సిపల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. తిరుపతి, నెల్లూరు రైల్వేస్టేషన్ల ఆధునీకరణ, పునరుద్ధరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమాలు, సూచనలు, సలహాలు తీసుకుని రైల్వే మంత్రిత్వశాఖకు, రైల్వేబోర్డు అధికారులకు నివేదించనున్నారు. కార్యక్రమంలో భాగంగానే మధ్యాహ్నం 3 గంటల నుంచి తిరుపతిలో తనిఖీలు నిర్వహించి, సాయంత్రం 4:30 గంటలకు రైల్వే వీఐపీ లాంజ్‌లో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం రేణిగుంటకు చేరుకుని శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో సాయంత్రం 6.15 గంటలకు బయల్దేరి విజయవాడ వెళ్తారు.

మూడు గంటల్లోనే శ్రీవారి దర్శనం



సాక్షి, తిరుమల: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తగ్గింది. సాయంత్రం 6 గంటల వరకు 47,181 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి సర్వదర్శనం, టైం స్లాట్‌లోని కాలిబాట భక్తులకు 3 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.2.73 కోట్లు అందాయి.

తిరుపతిలో స్వచ్ఛత, శుభ్రతను జాతీయ స్థాయిలో చాటిచెప్పడానికి పరీక్షా సమయం ఆసన్నమైంది. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో భాగంగా రాబోయే రెండు నెలలు నగర ప్రతిష్టకు కీలకం కానుంది. ఈ సమయంలో స్వచ్ఛ భారత్ అనుబంధ సంస్థ ప్రతినిధులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఎంపిక చేసిన నగరాల్లో పర్యటించనున్నారు. అప్పటి పరిస్థితులను అంచనా వేసి ర్యాంకులు కేటాయించనున్నారు.



ప్రతిష్టకు పరీక్ష

- స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలు ప్రారంభం
- జనవరి 4 నుంచి మార్చి 4 వరకు సమయం
- ఏ సమయంలోనైనా పరిశీలనకు రానున్న ప్రత్యేక కేంద్ర బృందం

తిరుపతి తుడా:

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో భాగంగా స్వచ్ఛ భారత్ అనుబంధ సంస్థ క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం స్వచ్ఛ పోటీల్లో ఉన్న నగరాల్లో పర్యటించనుంది. ఇందుకు జనవరి 4 నుంచి మార్చి 4 వరకు సమయాన్ని కేంద్రం నిర్దేశించింది. ఈ కాల వ్యవధిలో క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ఆయా నగరాల్లో పర్యటిస్తారు. అప్పటి పరిశుభ్రతను బట్టి ఆయా అంశాల్లో మార్కులను కేటాయిస్తారు. లక్ష పై జనాభా ఉన్న నగరాలకు కేంద్ర ప్రభుత్వం, లక్ష లోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం 2018 మార్చి 26న స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులను ప్రకటించనుంది. తద్వారా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం సహకారం అందిస్తుంది. 2017లో మూడు లక్షలకు పైగా జనాభా ఉన్న 500 నగరాలు ఎంపిక చేసి పోటీలు నిర్వహించారు. కేంద్రం ఈ సారి

▶ మిగతా II లో

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులిలా..	
మొత్తం మార్కులు	4000
పనితీరు, డాక్యుమెంటేషన్‌కు	1400
ప్రత్యేక పరిశీలనకు	1200
సీనియర్ సిటిజన్స్ ఫీడ్‌బ్యాక్	1400

జన్మభూమితో స్వచ్ఛత గాలికి..

కేంద్ర ప్రభుత్వం 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలకు సంబంధించి విధివిధానాలను గత నెల రెండో వారంలోనే విడుదల చేసింది. అప్పటి నుంచే ఆయా మున్సిపాలిటీలు తమ పరిధిలో వ్యూహాత్మకంగా పారిశుద్ధ్యాన్ని అమలు చేస్తున్నాయి. జనవరి 2 నుంచి 11 వరకు జన్మభూమి మాఊరి సభల కారణంగా యంత్రాంగం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏర్పాట్లలో నిమగ్నమై ఉంది. ఈ నెల 11వ తేదీ వరకు ఇలానే కొనసాగనుంది. ఒకవేళ కేంద్ర కమిటీ బృందం ఊహించని రీతిలో ఈ తేదీల్లో వస్తే ర్యాంకులు రావడం పక్కనపెడితే తిరుపతి పరపతి మరింత వెనుకబడే ప్రమాదముంది.

టీటీడీ అన్నప్రసాదం ప్రత్యేకాధికారిగా వేణుగోపాల్

సాక్షి, తిరుమల: టీటీడీ నిత్యాన్నప్రసాదం ట్రస్టు ప్రత్యేకాధికారిగా సాగి వేణుగోపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఇటీవలే అన్నప్రసాదం ట్రస్టు డెప్యూటీ ఈఓగా పనిచేసి పదవీ విరమణ పొందారు. అన్నప్రసాదం ట్రస్టు నగదు విరాళాల సేకరణలోనూ, అన్నప్రసాదానికి అవసరమైన కూరగాయాలు, ఇతర విరాళాలు సేకరించడంలో విశేష కృషి చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, ఇతర ప్రత్యేక పర్వదినాల్లోనూ భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో సమర్థవంతంగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు మరో ఏడాదికాలం ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించారు.

పనిచేయడమే తెలుసు: వేణుగోపాల్

టీటీడీ ఉద్యోగిగా తనకు పనిచేయడం మాత్రమే తెలుసని, పదవీ విరమణ వరకు అదే చేశానని సాగి వేణుగోపాల్ తెలిపారు. మరో ఏడాది అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉందని, అంతకంటే బాధ్యతగా ఉందన్నారు. టీటీడీ ఈఓతో పాటు ఇద్దరు జేఈఓలు, ఇతర అధికారులకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



సాగి వేణుగోపాల్

నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

తిరుపతి సెంట్రల్: అంధ విద్యార్థుల ఆరాధ్యులు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను ఈనెల 4న తిరుపతిలోని ప్రభుత్వ అంధుల సదన్‌లో నిర్వహిస్తున్నట్టు విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గత నెల 22, 23 తేదీలలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో అంధులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించామన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు తిరుపతి శివజ్యోతి నగర్‌లోని ప్రభుత్వ అంధుల సదన్‌లో బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. లూయిస్ బ్రెయిలీ కమిటీ సభ్యులు చిట్టిబాబు, చలపతి సహకారంతో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి తిరుపతి ఎంపీ వరప్రసాద్, ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా చైర్మన్ నరసింహ యాదవ్, నవజీవన్ అంధుల పాఠశాల అధ్యక్షులు శ్రీధరాచార్యులు హాజరవుతారని తెలిపారు.

నృత్య సమ్మోహనం



సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయ నాదనీరాజనం వేదికపై బుధవారం భరతనాట్య ప్రదర్శన సమ్మోహనంగా సాగింది. కేరళకు చెందిన నీలమణి సిస్టర్స్ ఈ ప్రదర్శన నిర్వహించారు. కళాకారుల నృత్యాభినయం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు


ఎమ్మెల్యే నారాయణస్వామి


ఎస్పీ రాజశేఖర్‌బాబు

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో జీడీ నెల్లూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే నారాయణస్వామి, చిత్తూరుజిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు ఉన్నారు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.

నేడు గుంటూరులో శ్రీనివాస కల్యాణం

తిరుపతి అర్బన్: టీటీడీకి చెందిన శ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం గుంటూరు జిల్లాలో శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు తెలిపారు. గుంటూరు జిల్లాలోని చుండూరు మండలం ఆళ్లపాడులో ఈ కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. తిరుమల వెంకన్న వైభవాన్ని ప్రపంచం నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా భక్తుల చెంతనే స్వామివారి కల్యాణాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆకాశవాణిలో నేటి కార్యక్రమాలు (103.2, 107.5 MHz)

తెల్లవారుజామున
3.00-6.00: శ్రీవారి ఆలయం నుంచి తిరుప్పావై , తోమాల, కొలువు సేవలు ప్రత్యక్షప్రసారం.
ఉదయం
6.00: ప్రబోధగీతం
6.05: ఆంగ్లంలో వార్తలు
6.10: భక్తిరంజని
6.30: సుభాషితం
6.35: చేనూ- సేద్యం
6.45: ప్రాంతీయ వార్తలు
6.55: సంస్కృత వార్తలు
7.00: ప్రసార విశేషాలు
7.05: వార్తలు
7.15:చిత్తూరు హస్తకళలు రూపకం
7.45: రాగం-భావం
8.15: ఆంగ్లంలో వార్తలు
8.30: జిల్లా సమాచారలేఖ
8.35: ఆకాశవాణి అతిథి
9.00: వరదగుడి
9.30:ఆకాశవాణి సంక్రాంతి కథోత్సవం-2018
10.00: వివిధ భారతి కార్యక్రమాలు
11.00: విందాం నేర్చుకుందాం
మధ్యాహ్నం
12.00: ఆంగ్లంలో వార్తలు
12.05: చంద్రగిరి
12.30: వార్తలు
12.40: నాలుగుకాళ్లమండపం-సంభాషణ
01.10: పసిడిపంటలు
01.20: ప్రాంతీయ వార్తలు
01.30:మన్‌చాహేగీత్
2.30: ఉత్తరాల తోటలో
03.00: సఖిసహేలి (హిందీపాటలు)
04.00: శాస్త్రీయ సంగీతం
04.30: వనితాలోకం
సాయంత్రం
5.00: మీ మాట మీ పాట
5.30: యువవాణి
6.00: ఆంగ్లంలో వార్తలు
6.05: ప్రసార విశేషాలు
6.10: సంస్కృత వార్తలు
6.15: ప్రాంతీయ వార్తలు
6.25:చిత్రసీమ
6.45: తిరుప్పావై 19వపాశురం
7.05: వార్తలు
7.15: కిసాన్ వాణి
7.45 : వికాసభారతి
8.00: ప్రాంతీయ వార్తలు
8.10: హలో ఆకాశవాణి
9.00: ఆంగ్లంలో వార్తలు
9.30: జాతీయనాటకం
10.30: ఈ పాట మధురం
11.00: ప్రసార సమాప్తి

పలు రైళ్ల వేళల్లో మార్పు

తిరుపతి అర్బన్: రైల్వే సేఫ్టీ అండ్ రన్నింగ్ విభాగం సూచనల మేరకు తిరుపతి నుంచి వివిధ ప్రాంతాలకు నడిచే పలు రైళ్ల వేళల్లో మార్పులు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. వేళలు మార్చిన రైళ్లలో వివిధ ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే 12 రైళ్లు కూడా ఉన్నాయి.

రైలు నెం.	రైలు పేరు	పాత సమయం	కొత్త సమయం
17401	మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్	రాత్రి 7.30	రాత్రి 7.15
22880	భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్	మ. 12.45	మ. 12.15
22872	భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్	మ. 12.45	మ.12.15
57403	కాట్పాడి ప్యాసింజర్	సా. 6.45	రా. 7.30

6న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

తిరుపతి అర్బన్: ప్రముఖ వాగ్గేయకారుడు, త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను ఈనెల 6న ప్రకాశం జిల్లా కాకర్లలో నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. టీటీడీ మ్యూజిక్ కాలేజీ ఆధ్వర్యంలో కాకర్లలోని త్యాగరాజస్వామి ధ్యాన మందిరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఆరోజు తిరుపతిలోని ఎస్వీ మ్యూజిక్ కళాశాల ఆవరణలో ఉదయం 8.30 గంటలకు త్యాగరాజస్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించనున్నారు. మేళతాళాలతో మహతి కళాక్షేత్రానికి చేరుకుంటారు. మ్యూజిక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

తిరుపతి నుంచి బయల్దేరే రైళ్లు (ప్రతిరోజూ)

రైలునం.	రైలు పేరు(ప్యాసింజర్)	రాక	పోక
77269	తిరుపతి-కాట్పాడి	–	02.45
56041	తిరుపతి-పాండిచ్చేరి	–	04.25
66022	తిరుపతి-చెన్నై	–	05.10
57274	తిరుపతి-హుబ్లీ	–	06.05
77261	తిరుపతి-కాట్పాడి	–	07.00
57475	తిరుపతి-గుంతకల్	–	08.15
77267	తిరుపతి-కాట్పాడి	–	11.00
66033	చెన్నై-తిరుపతి-నెల్లూరు	–	11.25
57639	గుంతకల్-తిరుపతి-గుంటూరు	–	15.15
57411	గూడూరు-తిరుపతి-గూడూరు	13.00	13.45
77265	కాట్పాడి-తిరుపతి	13.05	13.40
56214	తిరుపతి-మైసూర్	–	21.10
57477	తిరుపతి-గుంతకల్	–	22.30
ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లు			
16204	గరుడాద్రి ఎక్స్‌ప్రెస్	05.35	06.45
16054	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	9.35	10.00
17480-82	తిరుపతి-పూరి-బిలాస్‌పూర్	–	10.35
17405	కృష్ణా ఎక్స్‌ప్రెస్	–	05.25
17210	శేషాద్రి ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు వైపు)	5.25	05.30
22615	కోయంబత్తూరు-యశ్వంత్‌పూర్-తిరుపతి	–	14.50
16381	ముంబాయి-కన్యాకుమారి	14.55	15.05
17430	రాయలసీమ ఎక్స్‌ప్రెస్	–	16.25
12763	పద్మావతి ఎక్స్‌ప్రెస్	–	17.00
16058	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	17.35	17.50
12733	నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్	–	18.25
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ వైపు)	18.30	18.35
17401	నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	–	19.40
17209	శేషాద్రి ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వైపు)	17.55	18.00
17415	హరిప్రియ ఎక్స్‌ప్రెస్	–	21.00
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	–	20.30
12626	కేరళ ఎక్స్‌ప్రెస్	20.48	20.50
12863	హౌరా-యశ్వంత్‌పూర్	23.45	23.50

విచారణ కౌంటర్ ఫోన్ నెంబర్లు 0877-2251131, 2253380

ప్రతిష్టకు పరీక్ష

▶ Iవ పేజీ తరువాయి

మరో అడుగు ముందుకేసి లక్ష లోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలకూ అవకాశమిచ్చింది.

ఈ రెండు నెలలే 'కీ'లకం

జనవరి 4 నుంచి మార్చి 4 వరకు స్వచ్ఛ భారత్ అనుబంధ సంస్థ క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం స్వచ్ఛపోటీల్లో ఉన్న నగరాల్లో పర్యటించనుంది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పారిశుద్ధ్యం, పబ్లిక్ టాయ్‌లెట్స్ వినియోగం, వాటి నిర్వహణ తీరు, సీనియర్ సిటిజన్స్ ఫీడ్‌బ్యాక్, డాక్యుమెంటేషన్స్, చెత్త సద్వినియోగం, శానిటేషన్‌లో ఆధునిక టెక్నాలజీ వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తుంది. బస్టాండ్, రైల్వేస్టేషన్, పబ్లిక్ టాయ్‌లెట్స్, ప్రధాన రోడ్లు, హోటల్స్, స్కూల్స్ తదితర ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తారు. ఆ బృందం పరిశీలనలో ఉన్నప్పుడు అమలవుతున్న పారిశుద్ధ్యానికి అనుగుణంగా మార్కులను కేటాయించి స్వచ్ఛభారత్ మిషన్‌కు అందజేస్తుంది. వాటి ఆధారంగా కేంద్రం మార్చి 26న జాతీయ ర్యాంక్‌లను ప్రకటించనుంది.

పోటీలో రెండు నగర పాలక, ఆరు మున్సిపాలిటీలు

స్వచ్ఛ సర్వేక్షన్-2018 పోటీలకు జిల్లాలోని తిరుపతి, చిత్తూరు కార్పొరేషన్‌లతో పాటు మదనపల్లె, శ్రీకాళహస్తి, పలమనేరు. పుంగనూరు, పుత్తూరు, నగరి మున్సిపాలిటీలు పోటీ పడుతున్నాయి. తిరుపతి నగర పాలక సంస్థతో పాటు పుంగనూరు స్వచ్ఛతా అమలులో ముందున్నాయి. 2017లో మూడు లక్షలకు పైగా జనాభా ఉన్న 500 నగరాలు ఎంపిక చేసి పోటీలు నిర్వహించారు. తిరుపతి, చిత్తూరు నగర పాలక సంస్థలు పోటీపడ్డాయి. తిరుపతి జాతీయ స్థాయిలో 9వ ర్యాంకును కైవసం చేసుకుంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్వచ్ఛతా పోటీలకోసం వేగంగా పావులు కదుపుతున్నారు.

పోటీలో 4,041 నగరాలు

స్వచ్ఛ సర్వేక్షన్-18 పోటీలకు దేశ వ్యాప్తంగా 4,041 నగరాలు పోటీ పడుతున్నాయి. ఈ మేరకు ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన కేంద్రం దీనికి సంబంధించి గైడ్‌లైన్స్ విడుదల చేసింది. దేశంలో మూడులక్షలకు పైబడి జనాభా ఉన్న 500 నగరాల మధ్య జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించి అవార్డులను ప్రకటిస్తారు. మిగిలిన లక్ష లోపు జనాభా ఉన్న 3,541 నగరాల మధ్య ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు స్టేట్, జోనల్ లెవల్ పోటీలు నిర్వహించి ర్యాంకులను అందిస్తారు.

మద్యంబాబులకు జరిమానా

తిరుపతి లీగల్: నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా గత ఏడాది 31వ తేదీ రాత్రి తిరుపతిలో మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 28మందికి 90,750 రూపాయలు జరిమానా విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయికుమారి బుధవారం తీర్పు చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు 28మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఎస్వీ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యంతాగి వాహనం నడుపుతున్న డ్రైవర్‌కు అతని వాహనాన్ని ఇచ్చిన యజమానురాలికి కలిపి 3,750 రూపాయలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న ఇద్దరికి రూ.3,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

విద్యార్థులకు జరిమానా

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎస్వీ యూనివర్సిటీ ఆవరణలో బిగ్గరగా అరుస్తూ విద్యార్థులకు ఇబ్బంది కల్గించిన కేసులో ఎంసీఏ చదువుతున్న 9 మందికి ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

రూరల్ పరిధిలో...

రేణిగుంటలో మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురికి 6వేల రూపాయలు, తిరుచానూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురికి 12,500 రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు.

నిందితుడికి ఏడాది జైలు

తిరుపతి లీగల్: చెక్ బౌన్స్ కేసులో తిరుపతి ఎస్టీవీ నగర్‌కు చెందిన ఎన్.హరికృష్ణకు ఏడాది జైలుశిక్ష విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు బుధవారం తీర్పు చెప్పారు. తిరుపతి టీకే స్ట్రీట్‌కు చెందిన కె.ప్రభాకర్‌వద్ద 2010 డిసెంబర్ 12వ తేదీన హరికృష్ణ రూ.10లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ సొమ్ము చెల్లించే క్రమంలో 2013 ఏప్రిల్ 4న ఓ చెక్కును అతను ప్రభాకర్‌కు ఇచ్చాడు. రుణదాత ప్రభాకర్ ఆ చెక్కును 2013 మే 21న బ్యాంక్‌లో వేయగా బౌన్స్ అయ్యింది. దీంతో ప్రభాకర్ కోర్టులో హరికృష్ణపై చెక్‌బౌన్స్ కేసు దాఖలు చేశాడు. నేరం అతనిపై రుజువు కావడంతో న్యాయమూర్తి హరికృష్ణకు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అలాగే చెక్కుసొమ్ము 10లక్షల రూపాయలను 30 రోజుల్లోపు ప్రభాకర్‌కు చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

అవస్థలు ఇంకెన్నాళ్లు..?

- తిరుపతి రైల్వేస్టేషన్‌లో భక్తులకు తప్పని ఇబ్బందులు
- సౌకర్యాల కల్పనను విస్మరించిన రైల్వే శాఖ
- టీటీడీ కూడా పట్టించుకోని వైనం



రైల్వే ప్లాట్ ఫారాలపైనే నిద్రిస్తున్న యాత్రికులు(ఫైల్)

దేశ నలుమూలల నుంచి తిరుమల శ్రీవారి దర్శనం కోసం రైళ్లద్వారా తిరుపతికి చేరుకునే యాత్రికుల కష్టాలు తమకు పట్టవన్నట్లు టీటీడీ వ్యవహరిస్తోంది. వసతుల కల్పనకు రైల్వేశాఖ కన్నా పదింతల అలసత్వాన్ని ప్రదర్శిస్తోంది. దీంతో భక్తులకు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు.

తిరుపతి అర్బన్: కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం చెన్నై, వేలూరు, బెంగళూరు, విజయవాడ, ముంబై, గుంటూరు, హైదరాబాద్‌తో పాటు తెలంగాణ ప్రాంతాలకు చెందిన యాత్రికులు నిత్యం అధిక సంఖ్యలో వస్తుంటారు. వారాంతాలు, పండుగలు, ఇతర ముఖ్య పర్వదినాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. తిరుపతి రైల్వే స్టేషన్‌కు సాధారణ రోజుల్లోనే ప్రయాణికుల రద్దీ రోజుకు 70 వేలు దాటుతోంది. శని, ఆదివారాల్లో రద్దీ లక్షకు మించుతున్నట్లు రైల్వే వర్గాల అంచనా. ఇక పండుగలు, తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి తదితర పర్వదినాల్లో రైల్వేస్టేషన్‌కు యాత్రికుల రద్దీ విపరీతంగా పెరుగుతుంది.

సౌకర్యాలేవీ..?

తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరుకునే భక్తుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడంలో రైల్వే శాఖ చేతులెత్తేస్తోంది. భక్తులకు కావాల్సినన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులను నిర్మించే విషయంపై అలక్ష్యం వహిస్తోంది. స్టేషన్‌లో 2 జనరల్ వెయిటింగ్ హాళ్లు, 2 ఏసీ వెయిటింగ్ హాళ్లు మినహా మిగిలిన సౌకర్యాలు లేవు. దీంతో సాధారణ రోజుల్లోనే వెయిటింగ్ హాళ్లు చాలక భక్తులు అవస్థలు పడుతున్నారు. పర్వదినాలు, పండుగల్లో అయితే యాత్రికులు స్టేషన్ బయట వరండాల్లో పడుకోవడం, కూర్చోవడం కనబడుతున్నాయి. ఈ క్రమంలో మహిళా యాత్రికులు ఎదుర్కొంటున్న సమస్యలు చెప్పలేనివిగా ఉంటున్నాయి. అలాగే, స్టేషన్‌లో జేబు దొంగల ఆగడాలను ఎదుర్కొనేందుకు నిద్రించే యాత్రికుల బంధువులు, స్నేహితులు మేల్కొని కాపలాగా కూర్చోవడం మనసుకు బాధ కలిగించే అంశం.

పట్టించుకోని టీటీడీ..!

రైల్వే శాఖ సరే కనీసం టీటీడీ అయినా తమ గోడును పట్టించుకుని స్టేషన్‌లో సౌకర్యాలు కల్పిస్తుందని ఎదురుచూస్తున్న యాత్రికులకు నిరాశే మిగులుతోంది. టీటీడీ నిబంధనల ప్రకారం యాత్రికులకు తిరుపతిలో గానీ, దేశంలో ఇతర ప్రాంతాల్లో అయినా సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయవచ్చు. అందులో భాగంగానే తిరుపతి రైల్వే స్టేషన్, ప్లాట్‌ఫారాలపై యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అనేక సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఈ దిశగా టీటీడీ అధికారులు దృష్టి సారించడం లేదు. రైల్వే ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచాలన్న సంకల్పంతో టీటీడీ ధర్మసత్రాల ప్రాంతంలో ఐదేళ్ల క్రితం కేటాయించిన స్థలంలో ఇప్పటికీ నిర్మాణాలు సాగలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భక్తులకు తగిన సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎన్‌బీసీసీకి ఇవ్వడం వల్ల ఆలస్యం

రైల్వే పరిధిలో దక్షిణం, టీటీడీ సత్రాల వైపు స్థలాల్లో నిర్మాణ పనులను నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌కు అప్పగించడం వల్లే ఆలస్యమవుతోంది. కార్పొరేషన్ ప్రతినిధులు ఒకటి రెండు రోజుల్లో తిరుపతికి వచ్చి పూర్తిస్థాయి మ్యాప్‌లు, ప్రణాళికలు పరిశీలించి వెళ్లనున్నారు. అనంతరం పనుల వేగం పెరిగే అవకాశం ఉంది.

- సాంబమూర్తి, సీనియర్ సెక్షన్ ఇంజినీర్, రైల్వే స్టేషన్ తిరుపతి

బడి రుణం తీర్చుకోవడం మన బాధ్యత

తిరుపతి ఎడ్యుకేషన్ : జీవితానికి వెలుగు నింపిన బడి రుణం తీర్చుకోవడం సమాజంలోని ప్రతి ఒకరి బాధ్యత అని సమత్ విద్యాలయ డైరెక్టర్ పి.గోపినాథ్ పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం తిరుపతి మంచాలవీధి నగరపాలక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్కూలు బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ధనంజయనాయుడు, జన్మభూమి నాయకులు జె.రమణయ్య, ఎం.హరిమోహన్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేస్తున్న గోపినాథ్

ఆర్టీసీ డ్రైవర్‌కు ఆరు నెలలు జైలు

తిరుపతి లీగల్: ప్రమాదం కేసులో ఏపీఎస్ ఆర్టీసీ డ్రైవర్ ముత్యాలయ్యకు 6నెలలు జైలుశిక్ష, 1500 రూపాయలు జరిమానా విధిస్తూ తిరుపతి 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటనారాయణరెడ్డి బుధవారం తీర్పు చెప్పారు. కోర్టు కానిస్టేబుల్ కథనం మేరకు 2012లో డ్రైవర్ ముత్యాలయ్య బస్సును అతివేగంగా నడిపి ఓ ప్రమాదానికి కారణమయ్యాడు. తిరుపతి ట్రాఫిక్ పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. నేరం అతనిపై రుజువు కావడంతో న్యాయమూర్తి ముత్యాలయ్యకు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలి

తిరుపతి ఎడ్యుకేషన్ : ప్రభుత్వ ఉద్యోగులకు అమలవుతున్న సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.దేవానంద్ తెలిపారు. ఈ మేరకు తిరుపతి ఆటోనగర్‌లో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మకు, తుడా చైర్మన్ నరసింహయాదవ్‌కు సీపీఎస్ రద్దు చేయాలని వినతి పత్రం ఇచ్చారు.

ముస్లింలకు అన్నదానం

తిరుపతి తుడా: తాతయ్యగుంటలోని అమీనియా మసీద్‌లో బుధవారం గ్యార్మీ పాతెహా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడప పెద్దదర్గా క్రీడాధిపతులు పాల్గొని ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. అదే ప్రాంతానికి చెందిన దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి ముస్లిం సోదరులకు అన్నదానం చేశారు. వెయ్యిమంది ముస్లిం సోదరులు అన్నదానంలో పాల్గొని దీవెనలు అందించారు. ప్రతి ఏటా గ్యార్మీ పాతెహా వేడుకల్లో ఆయన అన్నదానం చేస్తుంటారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, కద్దీమ్ మసీద్ ముత్తువళ్ళి, చంద్‌బాషా, లాల్ అహ్మద్, సాయి పాల్గొన్నారు.



ముస్లింలకు అన్నం వడ్డిస్తున్న శంకర్ రెడ్డి

జన్మభూమికి ఉపాధ్యాయులా..!

తిరుపతి అన్నమయ్య సర్కిల్: ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి –మా ఊరు వంటి కార్యక్రమాలకు ఉపాధ్యాయులను నోడల్ ఆఫీసర్లుగా, గ్రామ కో–ఆర్డినేటర్లుగా నియమించడం దారుణమని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి వాపోయారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో ఇటువంటి కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వాడుకోవడం ఎంతవరకు సమంజమన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం బోధనేతర పనులు ఉపాధ్యాయులకు ఇవ్వడం సహేతుకం కాదన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఈ నియామకాలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ సంఘం నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, గురుజారావు, బాలాజీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న యండపల్లి శ్రీనివాసులురెడ్డి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

తిరుపతి క్రైం: ప్రతి ఒక్కరూ దుకాణాలు, వర్క్‌షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అలిపిరి సీఐ శ్రీనివాసులు సూచించారు. బుధవారం రేణిగుంట రోడ్డులోని ఎస్వీ ఆటోనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రతపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ వర్క్‌షాపుల్లో వీధిలైట్లు, వాచ్‌మెన్‌లను నియమించుకోవాలన్నారు. సమష్టి కృషితో నేరాలను తగ్గించాలని సూచించారు. ఆటో నగర్‌లో 342 వర్క్‌షాపులు ఉన్నాయని, పై సూచనలు పాటిస్తే మంచిదన్నారు. ఎస్ఐ శ్రీనివాసులు ,అసోసియేషన్ అధ్యక్షుడు వెట్రివేల్‌రెడ్డి, సెక్రటరీ శివప్రసాద్‌రెడ్డి, సైపుల్లా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నూతన ప్రసూతి ఆస్పత్రి పరిశీలన



ప్రసూతి ఆస్పత్రి భవనాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ అనురాధ మెడోజ్

తిరుపతి (అలిపిరి): తిరుపతిలోని నూతన ప్రసూతి ఆస్పత్రి భవనాన్ని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ మెడోజ్ బుధవారం పరిశీలించారు. కాన్పుల నూతన భవనంలో వైద్య సేవలు ప్రారంభించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ చింతామోహన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆమె నూతన భవనాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాన్పుల ఆస్పత్రి భవనం వద్దకు చేరుకున్న మాజీ ఎంపీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన డాక్టర్ అనురాధ పరిశీలనలో వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మహాసభలే వేదిక కావాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు

తిరుపతి కల్చరల్: ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు మహాసభలే వేదిక కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.రామానాయుడు స్పష్టం చేశారు. బైరాగిపట్టెడలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం సీపీఐ నగర సమితి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడకుండా నియంతలా పాలన చేస్తున్నారన్నారు. నగర కార్యదర్శి చిన్న పెంచలయ్య మాట్లాడుతూ తిరుపతి సీపీఐ మహాసభలు జనవరి 27, 28 తేదీలలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభల విజయవంతానికి అందరూ కృషి చేయాలని కోరారు. రాధాకృష్ణ, ఎన్‌డీ.రవి, చలపతి, శ్రీరాములు, రత్నమ్మ, ఇబ్రహీంబాషా, కృష్ణ, శివ, రాజా, రామకృష్ణ, కాళయ్య, చలం, శేఖర్, నదియా, కవిత, మంజుల పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి సావిత్రి బాయి పూలే



సావిత్రి బాయి పూలే చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

యూనివర్సిటీక్యాంపస్: సావిత్రి బాయి పూలే మహిళా సమస్యలపై పోరాడి, ఆదర్శమూర్తిగా నిలిచారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవకృష్ణ కొనియాడారు. ఎస్వీయూలో బుధవారం సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో గిరి, ప్రసన్న, శివకృష్ణ పాల్గొన్నారు.



కళాపిపాసి

ఆమె పలుకే ఓ కీర్తన.. ఆమె నడకే ఓ నృత్యమాలిక. తనకు అబ్బిన కళా ప్రతిభను పదిమందికి పంచుతూ ఆదర్శంగా నిలుస్తోంది కళా పిపాసి సుభాషిణి. కళా రంగంలో ఆమె అందిస్తున్న సేవకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎందరో ప్రముఖులతో ప్రశంసలు అందుకుంటూ పయనం సాగిస్తోంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలకు ప్రాధాన్యత నిస్తూ, ఖండాంతరాలను దాటి ప్రదర్శనలు నిర్వహిస్తోంది.

తిరుపతి కల్చరల్: ఎర్రావారిపాళెం మండలం, చెరుకువారిపల్లికి చెందిన ఎం.రెడ్డెమ్మ, ఎం.రెడ్డెప్ప దంపతుల పుత్రిక సుభాషిణి. ఆ కుటుంబంలో అందరూ బాగా చదువుకున్నావారే. నృత్య, సంగీత కళ అబ్బిన వారు లేరు. చిన్నతనంలో గ్రామఫోన్‌లో వచ్చే సంగీత పాటలను విని అలాగే పాడాలని అభిలాష పెంచుకుంది. ఎనిమిదో ఏటనే పాఠశాల స్థాయిలో సుమధుర స్వరంతో పాటలు పాడి ఆకట్టుకుంది. తిరుపతిలోని ఎస్వీ నృత్య, సంగీత కళాశాలలో మ్యూజిక్, డ్యాన్స్‌లో డిప్లొమా పూర్తి చేసింది. తిరుపతి బాలభవన్‌లో నృత్య, సంగీత టీచర్‌గా వృత్తిని ఆరంభించింది. 35 ఏళ్లుగా ఎందరో పేద పిల్లలకు నృత్య, సంగీత కళలను నేర్పించింది. సుమారు వెయ్యి మందికిపైగా నృత్య, సంగీత కళాకారులను తీర్చిదిద్దడంతోపాటు వారి ద్వారా విశేష సేవలు అందిస్తోంది.

సేవే పరమావధిగా జీవన పయనం

తన సంగీత, నృత్య విద్య ను ఉచితంగా నేర్పుతూ ఎందరో చిన్నారులను కళాకారులుగా తీర్చిదిద్దింది. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లోని పిల్లలకు సైతం ఉచితంగా శిక్షణ కల్పించి వారిలో ని కళాత్మకతను వెలికి తీసి ప్రశంసలు అందుకుంది. ఏటా జరిగే స్వాతంత్ర్య వేడుకలతో పాటు జాతీయ దినోత్సవాల పర్వదినాలలో తన శిష్య బృందంతో కలిసి ప్రదర్శనలు ఇస్తోంది. ప్రభుత్వ అధికారుల సహకారంతో పేదల పిల్లలతో విదేశాలలో సైతం సంగీత, నృత్య ప్రదర్శనలు చేయించి తెలుగు సంప్రదాయ కళల ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసింది. ఆమె శిష్యులు బాలసూర్య, బాలరత్న వంటి అవార్డులను సైతం అందుకున్నారు. ఆమె (రామమూర్తిని) కులాంతర వివాహం చేసుకుంది. ఆమె ప్రతిభా పాటలను గుర్తించిన రాష్ట్ర కల్చరల్ శాఖ బెస్ట్ సిటిజన్, ఉగాది పురస్కారాలతో ఘనంగా సత్కరించింది. 2007, 2017లో ఉత్తమ టీచర్ అవార్డులను సొంతం చేసుకున్నారు.



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న సుభాషిణి(ఫైల్)

కళా వికాసం విలువలకు మార్గదర్శకం

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నెలవైన కళల వికాసంతో మానవీయ విలువలు పరిరక్షణ సుసాధ్యం. మానసిక ప్రశాంతత, ఆహ్లాదాన్ని పంచే సంప్రదాయ కళలను ప్రోత్సహించి భావితరాలకు అందించాలి. పిల్లల్ని తల్లిదండ్రులు కళల పట్ల ఆసక్తికి పెంచి అందులో రాణించేందుకు తోడ్పడాలి. కళలను, కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి.

సుభాషిణి, సంగీత, నృత్య కళాకారిణి,
బాలభవన్ టీచర్

మూల్యాంకన కేంద్రాన్ని తనిఖీ చేసిన వీసీ



యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూలో పీజీ, యూజీ పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని వీసీ దామోదరం బుధవారం తనిఖీ చేశారు. వీసీ మాట్లాడుతూ మూల్యాంకనాన్ని సమయానికి పూర్తి చేసి ఫలితాలు త్వరగా వచ్చేందుకు కృషి చేయాలన్నారు. గురువారం నుంచి ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు మూల్యాంకనం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నియంత్రణాధికారి వసంతం సుధాకర్ పాల్గొన్నారు.

నోడల్ ఆఫీసర్ల నియామకం : ఎస్వీయూలో పరీక్షల విభాగంలో ఐదుగురు నోడల్ అధికారులను వీసీ నియమించారు. వారికి గురువారం నియామకపత్రాలను అందజేశారు. ఉత్తర్వులు పొందినవారిలో కామర్స్ విభాగానికి చెందిన వెంకటేశ్వర్లు, ఫిజిక్స్‌కు చెందిన రత్నాకర్, లైబ్రరీ సురేంద్రబాబు, జియాలజీ విభాగానికి చెందిన సాయిప్రసాద్, గోపినాయక్ ఉన్నారు.

అనాథలను ఆదుకుందాం..



అనాథ పిల్లలకు కంప్యూటర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ, దాతలు

తిరుపతి సెంట్రల్ : తల్లిదండ్రుల నిరాదరణకు గురై దూరంగా ఉంటున్న అనాథ పిల్లలను ఆదరించి అన్ని విధాలా ఆదుకుందామని ఎమ్మెల్యే సుగుణమ్మ పిలుపునిచ్చారు. స్థానిక సరోజినీ దేవి రోడ్డులోని ప్రభుత్వ బాలికల పరిశీలనా గృహం (అబ్జర్వేషన్ హోం ఫర్ గరల్స్)లో స్వర్గీయ ఆకుల సుబ్రమణ్యం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆ సొసైటీ చైర్మన్ ఆకుల సుబ్రమణ్యం కుమారుడు, ఆకుల సతీష్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యులు మారుతీదేవి, వసుంధరాదేవి, విష్ణుప్రియ, అమెరికాలోని ఎన్ఆర్ఐల సహకారంతో రూ. 1,10,500 లక్ష విలువగల 14 బీరువాలను, 6 కంప్యూటర్లు, మానిటర్లను ఎమ్మెల్యే సుగుణమ్మ చేతుల మీదుగా అనాథ పిల్లలకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకుల సుబ్రమణ్యం కుమారుడు ఆకుల సతీష్ హోమ్‌లోని బాలికల కోసం చేస్తున్న సాయం ఆదర్శనీయం అన్నారు. దాత ఆకుల సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆకుల సుబ్రమణ్యం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హోంలోని ఇద్దరు బాలికలు ఇంజినీరింగ్ చదువుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమ్ సూపరింటెండెంట్ నందగోపాల్, సహాయ సూపరింటెండెంట్‌లు నయోమి, కృష్ణవేణి, యంగ్ ఎలైట్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి టిఇ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

జమాల్ వలి సేవలు అభినందనీయం

తిరుపతి (అలిపిరి): ఈఎస్ఐ ఆస్పత్రి సీనియర్ అసిస్టెంట్ జమాల్ వలి సేవలు అభినందనీయమని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ మజీద్ ప్రశంసించారు. బుధవారం ఈఎస్ఐ ఆస్పత్రిలో జమాల్ వలి పదవీ విరమణ సభ జరిగింది. డాక్టర్ అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ ఆస్పత్రి సీనియర్ అసిస్టెంట్‌గా, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ఏపీ ఎన్‌జీఓ నాయకుడిగా జమాల్ వలి అందించిన సేవలు మరువలేనివన్నారు. జమాల్ వలి దంపతులను పలువురు ఘనంగా సత్కరించారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

తిరుపతి రూరల్ : లింగ వివక్ష, కుల, పితృస్వామ్య వ్యవస్థల అణచివేతపై పోరాడిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని తిరుపతి డీవైఈఓ ప్రసాద్ కొనియాడారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని బుధవారం తిరుపతి రూరల్ విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. దీనికి డీవైఈఓ హాజరై ప్రసంగించారు. అనంతరం 12 మంది మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుభాషిణి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరమణ, వెంకటరత్నం, నిర్మల, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

రైతు బతుకుల్లో...
పాలు పొంగిస్తా!


అవ్వా బాగున్నావా..


భయ్యా..! ఇవీ మా సమస్యలు


అవ్వా..! మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత


గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.
– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.
– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

వినతులు వింటూ..


చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!


అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే


మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం


పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత


చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..